ప్రజాశక్తి

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 8 పేజీలు





గుంటూరు పల్నాడు

విద్యారంగంలో ప్రమాదకర విధానాలు

- చదువు బోధించే వాతావరణం కల్పించాలి : కెఎస్ లక్ష్మణరావు
- విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ రణభేరి జాతా పల్నాడులో పర్యటన



ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఉపాధ్యాయులకు బోధన కంటే అనవసరపు, అదనపు పనులు ఎక్కువయ్యాయని, వీటిని తొలగిస్తామనే హామీని కూటమి ప్రభుత్వం విస్మరించిందని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు విమర్శించారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రణభేరి ప్రచార జాతా గురువారం పల్నాడు జిల్లాలో పర్యటించింది. చిలకలూరిపేట ద్వారా జిల్లాకు వచ్చిన జాతాకు ఉపాధ్యాయులు, యుటిఎఫ్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని శారదా హైస్కూల్‌కు వద్ద నుండి కళామందిర్ సెంటర్, ఎన్ఆర్‌టి సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఒత్తిడిల లేకుండా పాఠశాలు బోధించే వాతావరణాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం 117 జీవో తీసుకొచ్చి పాఠశాలల్ని విభజించిందని, ఆ జీవోను రద్దు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఇంకా ప్రమాదకరమైన విధానాలతో ముందుకెళ్తోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి ఇవి ప్రధాన కారణాలన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలో పెరుగుతున్నాయని, దీనివల్ల విద్యార్థులు బడికి మరింత ఎక్కువగా దూరమవుతారని ఆందోళన వెలిబుచ్చారు. ఇదంతా ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్‌తో కుదుర్చుకున్న 'సాల్ట్' ఒప్పందాల్లో భాగమని వివరించారు. గత ప్రభుత్వం చేసిన మోసాల వల్ల ఆ ప్రభుత్వాన్ని ఉపాధ్యాయులు తిరస్కరించారని, ఎన్నో ఆశలు పెట్టుకున్న ఈ ప్రభుత్వ సమస్యల పరిష్కారంలో తాత్సారం చేస్తోందని అన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను పాటించాలని, 12 పీఆర్సీ కమిషన్ వెంటనే నియమించాలని, డీఏ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. అనంతరం జాతా నరసరావుపేట, నకరికల్లు, పిడుగురాళ్ల, రాజుపాలెం, సత్తెనపల్లి ప్రాంతాల్లో పర్యటించింది. అనంతరం మేడికొండూరు మండలం ద్వారా గుంటూరు జిల్లాలోకి ప్రవేశించింది. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, ప్రచురణ కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఖాసింపీరా, అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు, నాయకులు జె.వి.డి నాయక్, ఎ.బాగేశ్వరిదేవి, బి.రవిబాబు, కె.తిరుపతి స్వామి, ఎ.శ్రీనివాసరావు, నాసర్‌రెడ్డి, ఆర్.అజయ్ కుమార్, అరుణ్ కుమార్, పి. ప్రేమ్‌కుమార్, ఎన్.సుందరరావు, డి.వి. లింగయ్య, జిలాని, కె.అరుణ, కె.స్నేహ లత, ఐ.సునీత, డి.సుజాత, ఎస్.కె.ఎమ్‌డి. యాసీన్, ఉమామహేశ్వరరావు, టి.సుధాకర హరిప్రసాద్, టి.సత్యనారాయణ, వై.చిట్టిబాబు, జె.పార్థసారథి, బి.నాగేశ్వరావు, కె.వెంకటరావు, వి.నాగేశ్వరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువు కొట్టేయడానికి ఏకమైన టిడిపి, వైసిపి

అర్ధరాత్రి వేళ 100 బస్తాలు పంచుకున్న నాయకులు-నిలదీసిన రైతులు

ప్రజాశక్తి - రాజుపాలెం

రైతులకు యూరియా సరఫరా విషయంలో టిడిపి నాయకులతోపాటు వ్యవసాయ అధికారులు సైతం ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రమైన రాజుపాలెంలో గ్రామ ఉద్యాన శాఖ అసిస్టెంట్,

▶ 2లో



ఎరువుల అక్రమాలపై అధికారులను ప్రశ్నిస్తున్న రైతులు

డిఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు వాయిదా

ప్రజాశక్తి-గుంటూరు

మెగా డిఎస్సీ కోసం ఎంపికైన అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నేడు అమరావతిలో నిర్వహించాల్సిన నియామక పత్రాలు అందజేత కార్యక్రమం అధిక వర్షాల కారణంగా వాయిదా వేశారు. తదుపరి తేదీన మళ్లీ ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. దీంతో గురువారం అభ్యర్థులకు పాస్‌లు జారీ చేయటానికి పొన్నూరు రోడ్డులోని ఆంధ్రా ముస్లిం కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమం కూడా రద్దయ్యింది.

కాగా తప్పుడు నియామక పత్రాలతో ఎవరైనా పాఠశాలల్లో చేరటానికి వస్తే చేర్చుకోవద్దని హెచ్ఎంలకు ఆదేశాలు ఇచ్చినట్లు డిఇఒ

ఫేక్ ఆర్డర్లను నమ్మొద్దు : డిఇఒ

గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాంజలి పేరుతో తప్పుడు నియామక పత్రాలు సోషల్ మీడియాలో అందుబాటులోకి వచ్చాయి. దీంతో అటువంటి నియామక పత్రాలు నమ్మొద్దని, ప్రభుత్వంగానీ, ఎస్ఎస్ఎ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గానీ, డిఇఒగానీ ఎలాంటి నియామక పత్రాలూ ఇవ్వలేదని తెలిపారు. కావున ఆ పేరుతో ఎవరైనా రిపోర్ట్ చేయాలని చూస్తే చేర్చుకోవద్దని, ఎవరినైనా చేర్చుకుంటే ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.



ర్యాలీలో కలెక్టర్, ఎమ్మెల్యే, నగర కమిషనర్ తదితరులు

డయేరియాపై ఆందోళన వద్దు : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

డయేరియాపై ప్రజలు ఆందోళనకు గురికావొద్దని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా గురువారం జిఎంసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి హిందూ కాలేజి కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం నాటికి 17 ప్రాంతాలకు చెందిన 33 మంది డయేరియా లక్షణాలతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో చేరారని, ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పారు. వారి నివాస ప్రాంతాల్లో ఇప్పటికే తాగునీటి శ్యాంపిల్స్ తీసి ల్యాబ్‌కి పంపామన్నారు. వైద్యుల ప్రాథమిక నివేదిక మేరకు జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్నవారు తీసుకున్న ఆహారం కలుషితం వలన డయేరియా ప్రబలిందని చెప్పారు. అయినప్పటికీ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో త్రాగునీటి శ్యాంపిల్స్ తీస్తున్నామని, పైప్‌లైన్ లీకులను

▶ 2లో

బాధితులకు ప్రత్యేక వార్డు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో డయేరియాతో చేరిన వారికోసం ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ తెలిపారు. డయేరియాతో 40 మంది జిజిహెచ్‌లో చేరారని, వారి ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పారు. ఆసుపత్రిలో చేరిన వారిలో కొంతమంది డిశ్చార్జి అవుతున్నారని, నీటిలో కలుషితం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలందరు నీటిని కాచి చల్లార్చి వాడుకోవాలని సూచించారు.



వక్ఫ్ ఆస్తులను పరిశీలించిన బోర్డు చైర్మన్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్.అబ్దుల్ అజీజ్ గుంటూరులోని పలు వక్ఫ్ ఆస్తులను గురువారం పరిశీలించారు. స్థానిక వాసవి నగర్, రెడ్డిపాలెంలోని నిర్కీ సర్వీసెస్, షాహీ జామియా మసీదులకు సంబంధించిన 260 ఎకరాలను పరిశీలించిన అనంతరం గుంటూరు లాలా పేటలోని షాహీ జామియా మసీదుకు విచ్చేసి ముత్తవల్లీలు, పేష్ ఇమామ్‌లతో సమావేశమయ్యారు. భూములకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీటి అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందిస్తామని, ఆదాయాన్ని పెంచి నిరుపేద ముస్లిముల అభ్యున్నతికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం గుంటూరు జిల్లా కలెక్టర్ తమీం అన్సారీయాను మర్యాదపూర్వకంగా కలిసి గుంటూరు జిల్లాలోని పలు వక్ఫ్ సమస్యలపై చర్చించారు. చైర్మన్‌తోపాటు వక్ఫ్ బోర్డ్ సీఈవో మొహమ్మద్ అలీ, డీఆర్వో ఖాజావలి పాల్గొన్నారు.



బాధితుల్ని పరామర్శిస్తున్న నాయకులు

డయేరియా విస్తరించకుండా చూడండి : సిపిఎం

జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో వివిధ ప్రాంతాలలో నీటి కాలుష్యం కారణంగా డయేరియా విజంభిస్తోందని, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి నగరంలో మరింత విస్తరించకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి డిమాండ్ చేశారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో డయేరియా బాధిత రోగులను సిపిఎం నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా నేతాజి మాట్లాడుతూ ఇప్పటికే జిజిహెచ్‌లో 33 మందికి చికిత్స పొందుతుండగా మరికొంత మందికి క్యాజువాలిటీలో వైద్యం చేస్తున్నారని అన్నారు. 15వ తేదీ సాయంత్రం నుండి కేసులు నమోదవుతున్నాయని, ఇవి క్రమంగా పెరుగుతున్నాయని చెప్పారు. గతంలో పాతగుంటూరులో డయేరియాతో అనేక మరణాలు సంభవించాయని, ప్రస్తుతం వర్షాకాలం సీజన్‌లో ఈ డయేరియా విజృంభణ చూస్తున్నామని అన్నారు. తాగునీటి పైపులైన్‌లు మురుగు కాల్వల్లో ఉన్నాయని, వర్షం నీరు ఆ పైపుల ద్వారా ప్రవహించి మురుగునీరు ప్రజలకు సరఫరా అవుతోందని అన్నారు. అధికారులు దీనికి శాశ్వతమైన పరిష్కారం చూడట్లేదని, ఇలాంటి కేసులు వచ్చిన సందర్భంలో హడావిడి చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తక్షణమే వైద్య ఆరోగ్య శాఖ వారు కదిలి ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు

▶ 2లో

ఎమ్మెల్యే నరేంద్ర ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని ఆగతవరప్పాడు గ్రామం, ఏఐఎన్ కాలనీకి చెందిన ఖాదర్ భాషా (17), సయ్యద్ ఖాజావలి (21) ఇటీవల అమరావతి దగ్గర కృష్ణా నదిలో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీళ్లలో పడి చనిపోయారు. ఈ దుర్ఘటన చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా సహాయం చేస్తానని చెప్పి ఒక్కొక్కరికి రూ.1,50,000 చెక్కులను గురువారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 9 చెక్కులను రూ.9,85,146 మొత్తాన్ని పెదకాకాని మండలంలోని లబ్ధిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో కూడిన అభివృద్ధిని కోరుకుంటుందని ప్రజలకు తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్‌లో వ్యక్తి గల్లంతు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కాజ గ్రామ పరిధిలోని గుంటూరు ఛానల్ కాలువలో అదే గ్రామానికి చెందిన దొడ్డక రాంబాబు, (45) మద్యం సేవించి కాల్వలోకి దిగినట్లు మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్ఐ వెంకట్ ఘటన స్థలానికి చేరుకొని సహాయ చర్యలు ప్రారంభించారు. ఆచూకీ కోసం అగ్ని మాపక శాఖ సిబ్బంది, ఈత గాళ్లతో కలిసి వెతుకులాట ప్రారంభించినట్లు ఎస్సై వెంకట్ తెలిపారు.

తాచుపాము రావడంతో ఆటో బోల్తా

నలుగురికి గాయాలు

ప్రజాశక్తి- రెంటచింతల

కూలీలతో మిట్టగుడిపాడు గ్రామ శివారు పొలాలకు వెళ్తున్న ఆటోకు ఎదురుగా తాచుపాము వచ్చి వాహనం కిందకు చేరడంతో ఆటో బోల్తా పడిన సంఘటన గురువారం ఉదయం జరిగినది. వివరాలు ఇలా ఉన్నాయి ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం, అర్ధవీడు మండలాలకు చెందిన బరిగల పెద్ద యేసయ్య, సంద్రపాటి లంబాను, సంద్రపాటి మౌనిక, గోన అశ్వినితో పాటు మరికొందరు ఆటోలో కూలికి వెళ్తున్న సమయంలో త్రాచు పాము ఎదురుగా వచ్చి ఆటో కిందికి దూరింది. ఇది గమనించిన డ్రైవరు రోడ్డు మార్జిన్ కిందకు దించి సడన్ బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో పెద్ద యేసయ్య నోటికి గాయమై పళ్ళు ఊడిపోవడంతో నరసరావుపేటకు తరలించి చికిత్స చేస్తున్నారు. మిగతా వారిని గురజాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. క్షతగాత్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్. నాగార్జున తెలిపారు.

20 గేట్లు ద్వారా నీటి విడుదల

సాగర్ ప్రాజెక్టును పరిశీలించిన కెఆర్ఎంబి చైర్మన్

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరదనీటి చేరిక కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం ప్రాజెక్టు 20 క్రస్ట్ గేట్లను 5 అడుగుల వరకు ఎత్తి 1,57,600 క్యూసెక్కులను నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్‌కు శ్రీశైలం జలాశయం నుంచి 2,05,796 క్యూసెక్కులు వస్తుండగా సాగర్ నుండి మొత్తం ఔట్ ఫ్లోగా 2,11,315 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కుడికాల్వ ద్వారా 9,500, ఎడమ కాల్వ 8,629, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 32,886, ఎస్‌ఎల్బీసీకి 2,400, వరద కాల్వ 300 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ జలాశయ నీటిమట్టం 587.90 అడుగులు వద్ద ఉంది. ఇది 306.0414 టీఎంసీలకు సమానం.

ప్రాజెక్టును పరిశీలించిన కెఆర్ఎంబి చైర్మన్

కృష్ణానది యాజమాన్య బోర్డు (కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు - కెఆర్ఎంబి) చైర్మన్ బిపి పాండేతోపాటు సభ్యులు కేకే జాంగిడ్ గురువారం నాగార్జున సాగర్ ప్రాజెక్టును సందర్శించారు. ప్రధాన డ్యామ్‌ను, గ్యాలరీలను, కుడికాల్వ, పవర్ హౌస్, ప్రధాన జల విద్యుత్ కేంద్రాన్ని పరిశీలించారు. స్వచ్ఛత హి సేవలో భాగంగా ప్రధాన డ్యాం, పైలాన్ పిల్లర్ పార్కులను శుభ్రం చేయించారు.. అనంతరం పైలాన్ పిల్లర్ పార్కులో మొక్కలు నాటారు. లో లెవెల్ కెనాల్‌ను, ఎడమకాల్వను శుక్రవారం సందర్శిస్తారు. పరిశీలనలో కెఆర్ఎంబి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరావు, సాగర్ డ్యాం ఈఈ సీతారాం, డిఇ అశోక్ ఆనంద్, ఏఈ కృష్ణయ్య పాల్గొన్నారు.

నమ్మకంగా మోసం

ఆర్యవైశ్య సంఘం భవనానికి ఉపకోశాధికారిగా ఉంటూ అక్రమంగా రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు ఆర్యవైశ్య సంఘం భవనాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. సంఘం ఉపకోశాధికారిగా వ్యవహరించిన వ్యక్తే రిజిస్ట్రేషన్ చేయించుకోవడం సంఘ సభ్యులను ఆశ్చర్యానికి గురిచేసింది. సంఘ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.1925 లో గ్రామానికి చెందిన ధూమాళరావు బుచ్చన్న పంతులు, హనుమాయమ్మ లైబ్రరీ సెంటర్లోని 4 సెంట్ల విస్తీర్ణంలోని భవనాన్ని ఆర్యవైశ్య సంఘానికి దానంగా ఇచ్చారు. దానికి అనుబంధంగా ప్రవత్తి ఆంజనేయస్వామి దేవాలయం కూడా ఉంది. ఆ భవనాన్ని అద్దెకు ఇస్తూ దానిపై వచ్చే అద్దెలతో ఆలయ నిర్వహణ చేసేవారు. శిథిలావస్థకు చేరడంతో ఆలయాన్ని, భవనాన్ని 2011లో కూల్చి వేశారు. నూతన భవనాన్ని నిర్మించే సమయంలో గ్రామంలోని ఆర్యవైశ్యులంతా కలసి పాత కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామానికి చెందిన బాలనాగు సత్యన్నారాయణ అధ్యక్షుడిగా మరో ఆరుగురు సభ్యులను కమిటీగా ఎన్నుకున్నారు. అందులో ఉప కోశాధికారిగా ముద్దుల.రమణరావు కమిటీలో క్రియా శీలకంగా వ్యవహరించడంతో అధ్యక్షుడితో సహ మిగిలిన వారంతా ఉప కోశాధికారికే బాధ్యతలను అప్పగించారు. 2016 లో ఆలయం, భవన నిర్మాణం పూర్తి చేశారు. పంచాయతీలో పన్ను నమోదు సమయంలో భవన యజమానిగా ఉప కోశాధికారి ముద్దుల.రమణరావు తన పేరును నమోదు చేయించు కున్నాడు. చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2024లో తన భార్య పేరుతో సదరు భవనాన్ని గిఫ్ట్‌డీడ్ చేయించాడు.



వివరాలను తెలియజేస్తున్న ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు

బ్యాంకు రుణానికి వెళ్లడంతో వెలుగు చూసిన వైనం

ఇటీవల ఆ భవనంపై రుణం కోసం ఓ బ్యాంకులో దరఖాస్తు చేశారు. తాకట్టు పెట్టే క్రమంలో బ్యాంకు సిబ్బంది భవనం కొలతలు తీసుకునేందుకు గ్రామానికి వచ్చారు. భవనం కొలతలు తీస్తుండగా స్థానిక ఆర్యవైశ్యులు వారిని ప్రశ్నించారు. రుణం కోసం ముద్దుల రమణారావు తన భార్య పేరుతో దరఖాస్తు చేసుకు న్నట్లు చెప్పారు వారి ద్వారా తమకు విషయం తెలిసినట్లు తెలిపారు. దీనితో ఆర్యవైశ్యులు, మిగిలిన కమిటీ సభ్యులు రమణారావును నిలదీయగా అది తనదేనని, మీ వద్ద ఏమైనా డాక్యుమెంట్లు ఉంటే చూపించండి అంటూ దురుసుగా ప్రవర్తించాడు. దీనితో ఆర్యవైశ్య సంఘ సభ్యులంతా కలసి విచారించగా భవనాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు నిర్ధారించుకుని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందజేశారు. భవనానికి సంబంధించిన ఆధారాలు ఏవైనా ఇస్తే రికార్డులు సరిచేయడంతోపాటు రిజిస్ట్రేషన్ రద్దుకు సబ్ రిజిస్ట్రారుకు సిఫార్సు చేస్తామని పంచాయతీ కార్యదర్శి వారికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో ఆలయ కమిటీ సభ్యులు తవ్వా వెంకటనర్సు, దేసు ఆంజనేయులు, చీమకుర్తి కిషోర్,బత్తా రామ కోటేశ్వరరావు, బచ్చు రాజేష్, కొల్లా సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉన్నారు.దీనిపై ఎస్సై శివరామకృష్ణను వివరణ కోరగా.. ఆలయానికి సంబంధించిన డాక్యుమెంట్లు పరిశీలించిన అనంతరం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

డయేరియాపై ఆందోళన వద్దు : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

గుర్తిస్తున్నామని, వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉండి, ఎక్కడైనా కేసులు వస్తే తక్షణం సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించామని తెలిపారు. జిల్లా కేంద్రంలో అన్నివిభాగాల అధికారులతో డయేరియా పై ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గుంటూరు జిల్లాను క్లీన్, గ్రీన్ జిల్లాగా మార్చుకోవడానికి, జీఎంసిని జాతీయ స్థాయిలో నంబర్ 1 స్థానంలో నిలిపేలా ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నగర కమిషనర్ పి.శ్రీనివాసులు, జేసీ అశుతోష్ శ్రీవాత్సవ, ఎమ్మెల్యే మహ్మద్ నసీర్, ఏపి హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాష, జీఎంసి డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, డిఆర్ఒ ఖాజావలి, జీఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు పాల్గొన్నారు.

డయేరియా విస్తరించకుండా చూడండి : సిపిఎం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించాలని, ప్రజలను ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని కోరారు. మురుగు కాల్వల్లోని వాటికి మరమ్మతులు చేయాలని, డయేరియా విస్తరించకుండా చూడాలని కోరారు. బాధితుల్ని పరామర్శించిన వారిలో సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, నాయకులు ఎల్.అరుణ, బి.ముత్యాలరావు, కె.శ్రీనివాసరావు, షేక్ ఖాశింవలి, ఆది నికల్సన్ ఉన్నారు.

ఎరువు కొట్టేయడానికి ఏకమైన టిడిపి, వైసిపి

(మొదటి పేజీ తరువాయి)

టిడిపి గ్రామ అధ్యక్షుడు, వైసిపి నాయకులతో కలిసి 100 బస్తాల యూరియాను బుధవారం అర్ధరాత్రి పంచుకున్నారని తెలిసి రైతులు ఆగ్రహానికి గురయ్యారు. గురువారం స్థానిక రైతు సేవ కేంద్రానికి పలువురు రైతులు చేరుకుని అధికారుల తీరును తప్పుబట్టారు. అధికారులు, నాయకులు కలిసి ఎరువును అమ్ముకుంటున్నారని, వాస్తవ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై మండల వ్యవసాయాధికారి నరసయ్యను 'ప్రజాశక్తి' వివరణ కోరగా నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్న యూరియాను వెనక్కు తెప్పిస్తున్నామని, దీనిపై విచారణ చేపడతామని చెప్పారు.

ఈ-క్రాప్ ఆధారంగా యూరియా పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఈ క్రాప్ ఆధారంగా రైతులకు యూరియా డి.ఏపి అందించాలని కొండేపాడు గ్రామ సర్పంచ్ నర్రా రాంబాబు అన్నారు.గురువారం ప్రత్తిపాడు మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం లో సర్వ సభ్య సమావేశం ఎం.పి.పి దాసరి అన్నమ్మ అధ్యక్షతన జరిగింది.ముందుగా పది గంటలకు జరగాల్సిన సమావేశం కోరం కి సరిపడ సభ్యులు లేక ఆలస్యంగా ప్రారంభమయ్యింది. కొంత మంది ఎం.పి.టి. సి లు వచ్చిన వారికి ఏడాది నుండి గౌరవ వేతనం రావడం లేదని అలాగే ఎంపీటీసీలకు గ్రాంట్ లు కూడా ఇవ్వడం లేదని వారు సంతకం పెట్టకుండా సభ సమావేశం లో కాకుండా ఎంపీపీ కార్యాలయం లో కూర్చున్నారు. సమావేశం 12 గంటలకు ప్రారంభం అయింది ఈ సందర్భంగా అధికారులు ఆర్డబ్ల్యూ ఎస్ ఏ ఈ వినీల్ మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో మైక్రో ఫిల్టర్ లు ఉన్నా సరిగా పనిచేయడం లేదని వాటి ప్రతిపాదనల కోసం నివేదిక కూడా ఉన్నత అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు కూడా తెలియజేశాం అన్నారు. తిమ్మాపురం సర్పంచ్ మాట్లాడుతూ మన మండలం మరో తురకపాలెం, రెడ్డి పాలెం కాకూడదు అని గ్రామాల్లో ఫిల్టర్ వాటర్ ఇస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారి సుగుణ బేగం మాట్లాడుతూ రైతులకు కావాల్సిన ఎరువులు కూడా అందు బాటులో ఉన్నాయి అన్నారు.వెంటనే గొట్టిపాడు గ్రామానికి చెందిన ఎం.పి.టి.సి మాట్లాడుతూ మా గ్రామానికి ఒకే ఒక్క లోడు వచ్చింది మండలం లో పెద్ద గ్రామాలలో రెండవది అని ఎరువులు అందరికి సరిపడ రాలేదని తెలిపారు కేవలం రైతు సేవ కేంద్రాలలో కాకుండా బయట కూడా ఉన్నాయని అన్నారు. కార్యక్రమం లో ఎంపిడిఒ శివ పార్వతి, వైస్ ఎంపీపీ లు , జడ్పీటీసీ కృష్ణ రెడ్డి,ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి

మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో తాడేపల్లి పట్టణంలోని, సీతానగరానికి చెందిన వికలాంగ మహిళ మేడా కనక కు 10 వేల రూపాయల నగదు, బియ్యం బస్తా,నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, గురువారం తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు అధ్వర్యంలో అందజేశా రు. త్వరలోనే కనక కు వికలాంగ పెన్షన్ వచ్చేలా కృషి చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చినట్టు స్థానిక నాయకులు తెలిపారు.

బస్టాండ్‌లో కంట్రోలర్‌ను నియమించాలి

ప్రజాశక్తి పెదకూరపాడు

స్థానిక బస్టాండ్‌లో కంట్రోలర్‌ను నిర్మించాలని పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు కోరారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మీరయ్య అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ బస్టాండ్‌లో ప్రయాణికులకు వసతులు కల్పించాలన్నారు. పరిశుభ్రతను పెంపొందించాలన్నారు. ఆవరణలో ఇతర వాహనాలు లేకుండా చూడాలని కోరారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వివిధ అధికారులు తమ తమ శాఖల పనులు పై వివరించారు. విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ మాట్లాడుతూ జగనన్న కాలనీలో విద్యుత్ లైన్లు వేశామని ట్రాన్సార్మర్లు పెట్టా మన్నారు. వాటికి రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆ కాలనీలో ఇల్లు తక్షణమే నిర్మించే విధంగా సర్పంచులు ఎంపీటీసీలు ఇతర అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆ ప్రాంతంలో ఉన్న విద్యుత్తు ట్రాన్సార్మర్లను స్తంభాలను తొలగించడం జరుగుతుం దన్నారు. ఇప్పటికే పలుచోట్ల విద్యుత్తు తీగలు చోరీకి గురయ్యాయి అన్నారు. ఏవో కృష్ణయ్య మాట్లాడుతూ యూరియా అందుబాటులో ఉందన్నారు. ఈ క్రాపు నమోదు చేయించుకోవాలని కోరారు. కౌలు కార్డులకు మంజూరుకు రెవెన్యూ శాఖ అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు సహకరించాలన్నారు. కార్డు 11 నెలలు మాత్రమే ఉంటుంది అన్నారు ఈ కార్డు ఇవ్వటం వల్ల భూస్వామికి ఎటువంటి నష్టం ఉండదని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి 2 తాడిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో ఏడు మోడల్ స్కూల్స్ ను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపీపీ మీరయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలన్నారు. ఎంపీడీవో సోమయాజులు మాట్లాడుతూ శాఖ పరిధిలోని సమస్యలు పరిష్కరించుకోవడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి శరత్, రెవెన్యూ డిటి శ్యామలత, వైస్ ఎంపీపీ భాష, వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ మల్లికార్జునకు ఉత్తమ అకడమిక్ లీడర్ అవార్డు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బోటనీ విభాగ ఆచార్యులు కొక్కంటి మల్లికార్జునకు ఉత్తమ అకడమిక్ లీడర్ అవార్డు లభించింది. బీహార్ కేంద్రీకృత 360 రీసెర్చ్ ఫౌండేషన్, జాతీయ స్థాయి సంస్థ అందించే ఉత్తమ అకడమిక్ లీడర్ అవార్డు మరియు నేషనల్ సజన్ అవార్డు 2025కు ఆయన ఎంపికయ్యారు. కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ ద్వారా గుర్తించబడి గ్రామీణ పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలు మరియు విద్యారంగంలో 360 రీసెర్చ్ ఫౌండేషన్ కృషి చేస్తుంది. బయోడైవర్సిటీ, కన్సర్వేషన్, క్లైమేట్ యాక్షన్ అంశంపై చేపట్టిన పరిశోధనలను గుర్తించి ప్రొఫెసర్ కొక్కంటి మల్లికార్జునకు అవార్డు లభించింది. 360 రీసెర్చ్ ఫౌండేషన్ జనరల్ బాడీలో సభ్యులుగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా వర్సిటీ అధికారులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఆయనను అభినందించారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎంఏఎం కళాశాలలో ఎథికల్ హ్యాకింగ్ పై వర్క్ షాప్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం లోని కేసానుపల్లి గ్రామ పరిధిలో గల ఎంఏఎం కళాశాలలో గురువారం ఎథికల్ హ్యాకింగ్ అంశంపై వర్క్ షాపు నిర్వహించామని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఎథికల్ హ్యాకర్ జి.భరత్ కుమార్ ఎథికల్ హ్యాకింగ్, సైబర్ సెక్యూరిటీ ప్రిన్సిపల్స్, ఎథికల్ హ్యాకింగ్ సైబర్ సెక్యూరిటీపై ఉద్యోగ అవకాశాలు గురించి వివరించారు. కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైబర్ సెక్యూరిటీపై అవగాహన కలిగి ఉండాలని తద్వారా సమాజంలో జరిగే సైబర్ మోసాలను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రామారావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొండేటి చంద్రారెడ్డి, ఎంసీఏ విభాగాధిపతి నవీన్, ఇతర అధ్యాపకులు డిగ్రీ, బీటెక్, ఎంసీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

తురకపాలెంను సందర్శించిన జెడ్పీ చైర్‌పర్సన్

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామంలో పరిస్థితులు చక్కబడేందుకు ప్రజలకు ఏం కావాలో వాటిని కూటమి ప్రభుత్వం సమకూర్చుతోందని ప్రజలు ఆందోళన చెందవద్దని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహెనీ క్రిస్టినా అన్నారు. గురువారం గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. బాధిత కుటుం బాలకు సానుభూతి తెలిపారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. గ్రామంలో సురక్షిత మంచినీరు అందించడమే కాకుండా, భోజన వసతిని కూడా ఏర్పాటు చేసిన విషయాన్ని వివరించారు. ప్రభుత్వ చర్యల వల్ల పరిస్థితులు చక్కబడుతున్నాయని తెలిపారు. పంచాయతీ శాఖ తగిన పారిశుధ్య పనులు చేపట్టిందన్నారు. గ్రామంలో సైడు కాల్వల నిర్మాణానికి జెడ్పీ నుండి కొంత నిధులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామంలో సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు ఆర్డబ్ల్యూఎస్ శాఖను ఆదేశించారు. పలకలూరు నుండి పైపులైన్ ద్వారా తమ గ్రామానికి నీటిని అందించాలని ప్రజలు కోరగా అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకుంటానని చైర్పర్సన్ వివరించారు. చైర్‌పర్సన్‌తోపాటు డిఎంఅండ్‌హెచ్ఓ కె.విజయలక్ష్మి, డిపిఓ సాయికుమార్, డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ, ఎంపీడీవో బండి శ్రీనివాసరావు అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న హెనీ క్రిస్టినా

దస్తావేజులు పోయినవి

నేను కౌతరపు సాంబశివరావుగారి కుమారుడు ప్రసాద్, డోర్ నెం.8-297/ఎ, భార్గవపేట, మంగళగిరి, గుంటూరు జిల్లా. నేను మరియు నాసోదరుడు శ్రీనివాసరావులము కలిసి విక్రయ ద.నెం.6639/2005, తేది.22-08-2005, యస్.ఆర్.ఒ. మంగళగిరి ద్వారా గుంటూరు జిల్లా మంగళగిరి గ్రామంలోని డి.నెం.215, ఆర్.యస్.నెం.215/1లో మంగళగిరి మున్సిపల్ 5వవార్డు డోరు నెం.5-500/ఎ55 రు ఇంటి సమీపమునగల చ.గ.50.7లు ఖాళీ నివేశన స్థలమును కొనుగోలు చేసాము. సదరు ఆస్థికి లింకు దస్తావేజులు (1) విక్రయ ద.నెం.3262/2005, (2)విక్రయ ద.నెం.2724/2002, యస్.ఆర్.ఒ. మంగళగిరి అయివున్నవి. ది.17-09-2025న నేను ఆత్మకూరు గ్రామంలో నా స్థలంవద్దకు వెళ్ళి తిరిగి వస్తూ దస్తావేజు లేఖరివద్దకు వెళ్ళుటకు నా బ్యాగులోగల పై మంగళగిరి ఆస్తి తాలూకు ఒరిజినల్ దస్తావేజులతో ఉదయం 11 గంటలకు జిరాక్సు నిమిత్తం ఆత్మకూరు సెంటర్లోగల జిరాక్షాపుకి వెళ్ళి చూసుకొనగా ఒరిజినల్ లింకు విక్రయద.నెం.2724/2002 పోయినది. ఎవరికైనా దొరికినచో నాకుగాని, మంగళగిరి రూరల్ పోలీసువారికిగాని అందజేయవలెను. తగు పారితోషికము ఇవ్వబడును.

ఇట్లు
కౌతరపు ప్రసాద్
మంగళగిరి, మంగళగిరి
ది.18-09-2025 సెల్ నెం.9440649810

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. 55/2019
ఇన్
ఓ.ఎస్. 240/2017

జంకె వెంకటరెడ్డి .... డి.హెచ్.ఆర్
వర్సెస్
తిరివీధి వెంకటనారాయణ (చనిపోయినందున వారసులు) తిరివీధి జానకి వగైరాలు...... జె.డి.ఆర్స్
టు,
1. తిరివీధి వెంకటనారాయణ, (మృతి)
2. తిరివీధి జానకి, భర్త: వెంకటనారాయణ వయసు: 39 సం॥లు, హిందూ, గృహిణి,
3. తిరివీధి సౌమ్య, తండ్రి: వెంకటనారాయణ వయసు: 19 సం॥లు, హిందూ, విద్యార్థిని
4.తిరివీధి సాయి, తండ్రి: వెంకటనారాయణ, వయసు: 15 సం॥లు, (మైనర్) (ఆమె సహజ సంరక్షకురాలు రెండవ జె.డి.ఆర్. అయిన తల్లి: తిరివీధి జానకి)

అందరి నివాసం: క్రేన్ వక్కపొడి గృహం దగ్గర, డోర్ నెం: 81-135, సంపత్‌నగర్, వార్డు నెం: 20, గుంటూరు వెస్ట్, గుంటూరు టౌన్ మరియు జిల్లా.

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్2 నుండి జె.డి.ఆర్. 4 వరకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నందున ఘనమైన కోర్టు వారు నోటీసులను జె.డి.ఆర్2 నుండి 4 వరకు ప్రజాశక్తి డైలీ న్యూస్ పేపర్ గుంటూరు జిల్లా సంచికలో ప్రచురించమని కోర్టు వారు ఆర్డర్ వేసియున్నారు. కనుక సదరు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు వాయిదా 26-09-2025న ఉన్నది. కావున మీరు ఆరోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మాణం చేయుదురని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 26-09-2025

మార్కాపురం **దొండపాటి గాంధీరెడ్డి,**
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్.

BEFORE THE HON`BLE DEPTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT ELURU, ELURU DIST.,
A.A.C.F. No. 32/2024

Between:

M/S MARGADARSI CHIT FUND (P) LIMITED, ELURU BRANCH ...Petitioner/Disputant

and

Vempati Nagi Reddy and Others ...Respondents/Opponents

Op1: Vempati Nagi Reddy
S/o. V. Hussain Reddy, Hindu, Male, a/a 38 Years, Prop: M/s. VNR Exports 2nd Lane, Dhanalakshmi Nagar, Opp: Mirch 1/ard Road, Guntur, R/o.D.No. 26-38-85, 20th Lane, A.T. Agraharam, Guntur, Guntur Dt.,

Op2: Golla Venkateswara Rao
S/o. G. Rambabu, Hindu, Male, a/a 46 Years, Prop: Friends Mutton Chicken, Medical Club Ring Road, Mainroad, Guntur., R/o.D.No.25-16-116, 2nd Cross Road, Lakshminarayana Puram,Guntur, Guntur Dt.,

Op3: Veerla Srinivas
S/o.V. Ramulu, Hindu, Male, a/a 37 Years, Occ: Liquor Syndicate Business, Chuttugunta, Guntur, R/o.F.No.H-1, 2nd Floor, Sai Villa Apartment, S.B.I Building, Chuttugunta, Guntur, Guntur Dt.,

Op4: Rayala Nagaraju
S/o.R. Venkata Ratnam, Hindu, Male, a/a 42 Years, Mg.Partner: Prasanthi Chillies Troders Opp: Yedu Gondula Sandu, D.No.24-2-136, Patnam Bazar, Guntur, R/o.D.No.26-47-39/2, Back side of Reddy College, Nallapadu Road S.L.R Nagar, Guntur, Guntur Dt.,

Op5: Veerla Devi
W/o.V. Srinivas, Hindu, Female, a/a 34 Years, Prop: Holder, Chuttugunta, Guntur., R/o.F.No.H-1, 2nd Floor, Sai Villa Apartment, S.B.I Building, Chuttugunta, Guntur, Guntur Dt.,

Op6: Shaik Nagul Meeravali
S/o.Shaik Mastanvali, Muslim, Male, a/a 46 Years, Prop: M/s Haveela Exports, 1/3 Lane, K.V.P. Colony, Lalpuram Road,Guntur., R/o.D.No. 25-22-65, 1/3 Lane, K.V.P. Colony, Lalpuram Road,Guntur, Guntur Dt.,

పై నెంబర్ దావాలో వాదికి రావలసిన బాకీ రాబట్టుకునేందుకు గాను, మీపై దావా దాఖలు చేయియున్నారు. పై దావాలో మీరు అపోనెంట్స్ అయి ఉన్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 26-09-2025 సం॥రం తేదికి** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో సదరు దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.

ఫోర్ మెన్/బ్రాంచ్ మేనేజర్
డిస్ప్యూటెంట్ కంపెనీ, ఏలూరు, ఏలూరు జిల్లా

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 346/2024
ఇన్
ఓ.ఎస్. 9/2021

తడవ వెంకటేశ్వర్లు ...... పిటీషనర్/వాది
వర్సెస్
మంచికంటి రంగసుబ్బరాయుడు
మరియు 15 మంది ఇతరులు .... రెస్పాండెంట్లు
టు,
1.ముత్యాలపాటి వెంకటేశ్వర్లు (ఆర్-9)
తండ్రి: పెద్దన్న, ఇంటి నెం: 10-18, పప్పుల బజారు, వినుకొండ టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా.
2. కొర్రపాటి ప్రసాదుబాబు, (ఆర్-15)
తండ్రి: ఓంకారం, ఇంటి నెం: 13-67 పెద్ద నవ్వా బజారు, వినుకొండ టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా.
3. కొర్రపాటి వాసవి (ఆర్-16)
భర్త: సురేష్, ఇంటి నెం: 13-67 పప్పుల బజారు, వినుకొండ టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా.

వాది, రెస్పాండెంట్ల పైన స్పెసిఫిక్ పర్ఫార్మెన్స్ ఆఫ్ అగ్రిమెంట్ నిమిత్తం దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావా పెండింగ్‌లో ఉండగా 3 నుండి 6 రెస్పాండెంట్లు సదరు దావా షెడ్యూలు భూమిలో కొంత భాగమును రెస్పాండెంట్లు అయిన 7 నుండి 16 మంది రెస్పాండెంట్లకు అమ్మియున్నారు. దావా పెండింగ్‌లో ఉన్నప్పుడు కొన్నారు కాబట్టి 7 నుండి 16 మందిని ప్రతివాదులుగా చేర్చమని ఆర్డర్ 1 రూల్ 10 సి.పి.సి. క్రింద పిటీషన్ దాఖలు చేసియున్నాడు. సదరు పిటీషన్ ఆర్-9, ఆర్-15 మరియు ఆర్-16కు నోటీసుల నిమిత్తం ఎన్ని పర్యాయములు బత్తా కట్టిననూ, కోర్టు నుండి నోటీసులు తీసుకొనక తప్పించుకుని తిరుగుతున్నారు. కావున కోర్టు వారు సదరు రెస్పాండెంట్లకు నోటీసులు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 25-09-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు గానీ, మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 25-09-2025

ఆకుల ఉషశ్రీ,
అడ్వకేట్, మార్కాపురం.

BEFORE THE MOTOR VEHICLE ACCIDENTS CLAIMS TRIBUNAL: GUNTUR (V ADDL. DISTRICT JUDGE)
I.A.NO. /2025 IN MVOP. NO. 55/2022

Between:
Shaik Ishak, S/o. Feroz Aged about 23 years, employee, R/o. 6th line, Srinivasa rao Thota, Guntur, Mobile: 63008 54496. ...Petitioner

And

R1. Nilam Sesha Rathnum, W/o. Nilam Seshagiri, H.No.25-17-4-19/1. 5th line, Srinivasarao Thota, Guntur-522 004. ...Respondents

PETITION FILED ON BEHALF OF THE PETITIONER U/OR.5, R-20 AND SEC. 151 OF CPC.

For the reasons stated in the accompanying affidavit the petitioner prays that the Hon'ble court may be pleased to order to publication of notice to 1st respondent in the daily news paper and pass necessary orders in the interest of justice. Else, I will be put to great loss and hardship.

Guntur,
Hearing Date : 30/10/25

V.BRAHMA REDDY
ADVOCATE FOR PETITIONER
Cell No. 9866448668

MUNICIPAL CORPORATION: GUNTUR
REQUEST FOR PROPOSAL (RFP)
POSTPONED

Roc.No.500937/2025/HD/GMC **Date: 17.09.2025**

Guntur Municipal Corporation is inviting proposals from registered and active Self-Help Groups (SHFS) for engagement in Garbage Collection from Commercial Establishments on Revenue Sharing basis for 5-Zones.

The interested SHGs, who is having financial capability and technical competency to perform this assignment may be offered their bid details and the Request for Proposal Documents may be collected from the office of Guntur Municipal Corporation by paying Rs.5,000/- for each zone which is Non-refundable in the form of DD drawn in favour of the Commissioner, Municipal Corporation at any Nationalized Bank payable at Guntur.

S.No.	Description	Date & Time
1	RFP issue End Date & Time	2:00 PM - 08.10.2025
2	RFP document Receiving closing Date & Time	4:00 PM - 09.10.2025
3	Opening of Technical Bids Date & Time	5:00 PM - 09.10.2025

Any Other details contact O/O. SE, Guntur Municipal Corporation in Working hours.
Contact Mobile No.9849908395; se.gunturcorp@gmail.com

Sd/- Puli Sreenivasulu,
Commissioner,
Municipal Corporation, Guntur.

सेन्ट्रल बैंक ऑफ़ इंडिया
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లక్ష్మీపురం బ్రాంచి, గుంటూరు, డోర్ నెం. 5-66-228, 3వ లైన్, అశోక్ నగర్, గుంటూరు - 522002.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, **2002** ప్రకారం రూల్ **8(6)** లో కలిగి ఉన్న సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, **2002** క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇంటెండెడ్ టు సేల్ నోటీసు.

ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామాలు: 1. శ్రీ యర్రం రాంబాబు, డోర్ నెం. 5-87-37/4బి, 4/1 అశోక్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. **2. మెసర్స్ యర్రం వెంకట రమణ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ యర్రం రాంబాబు, లెటర్‌హెడ్ ప్రకారం కార్యాలయ చిరునామా: డోర్ నెం. 5-87-37/4బి, 4/1 లైన్, అశోక్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. సంస్థ రిజిస్ట్రేషన్ ప్రకారం కార్యాలయ చిరునామా: సర్వే నెం. 38, బోయపాలెం, యడ్లపల్లి గ్రామం మరియు టౌన్, ఎడ్లపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522233. **3. మెసర్స్ వెంకట రమణ కమర్షియల్ కార్పొరేషన్,** ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక యజమాని శ్రీ యర్రం రాంబాబు, డోర్ నెం. 3-28-48/1, 6/1, బృందావన్ గార్డెన్స్ (సౌత్), గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. **4. శ్రీమతి యర్రం నాగలక్ష్మి,** భర్త: శ్రీ యర్రం రాంబాబు, 4/1 అశోక్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. **5. మెసర్స్ యర్రం వెంకట రమణ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** శ్రీమతి కొల్లా నాగలక్ష్మి, డోర్ నెం. 5-87-37/4బి, 4/1, అశోక్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. **6. శ్రీ యర్రం రాంబాబు,** డోర్ నెం. 5-87-37/4బి, 4/1 అశోక్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. **హామీదారుల పేర్లు మరియు చిరునామాలు: 1. మెస్సర్స్ యర్రం వెంకట రమణ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** శ్రీ యర్రం రాంబాబు, డోర్ నెం. 5-87-37/4బి, 4/1, అశోక్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. **2. మెస్సర్స్ వెంకట రమణ కమర్షియల్ కార్పొరేషన్,** శ్రీమతి యర్రం నాగలక్ష్మి, భర్త పేరు శ్రీ యర్రం రాంబాబు, 4/1 అశోక్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. **3. మెస్సర్స్ యర్రం వెంకట రమణ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** శ్రీమతి కొల్లా నాగలక్ష్మి, డోర్ నెం. 5-87-37/4బి, 4/1, అశోక్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.

విషయం: ఎన్.పి.ఏ ఋణ ఖాతాల అమ్మకానికి సంబంధించిన నోటీసు, ఋణగ్రహీతలు యర్రం రాంబాబు & యర్రం నాగలక్ష్మి, మెస్సర్స్ వెంకట రమణ కమర్షియల్ కార్పొరేషన్ & మెస్సర్స్ యర్రం వెంకట రమణ ఇండస్ట్రీస్ (పి) లిమిటెడ్ వారు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **లక్ష్మీపురం బ్రాంచి,** వారి నుండి **ఖాతా నెంబర్లు: 3172720500, 3066219935 మరియు 3626690650** ద్వారా సౌకర్యాలను పొందియున్నారు. సదరు లోన్ రీపేమెంట్ నిమిత్తం ఉదహరించిన ఆస్తిని తనఖా ఉంచడం జరిగింది. సదరు ఋణగ్రహీత / హామీదారులు **శ్రీ యర్రం రాంబాబు & యర్రం నాగలక్ష్మి** బకాయిపడిన లోనును చెల్లించడంలో విఫలం అయినందున సదరు ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తం చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ చట్టం సెక్షన్ 13(2) క్రింద **ది. 13-02-2019** న నోటీసు జారీ చేయబడింది. సదరు బకాయి మొత్తం 60 రోజులలోపు చెల్లించని పక్షంలో బ్రాంచి వారు తమ యొక్క నియమ నిబంధనలకు లోబడి తమకు గల పరిధి మేరకు తనఖా ఆస్తిని తమ స్వాధీనంలోనికి తీసుకోబడును.

సదరు **శ్రీ యర్రం రాంబాబు & యర్రం నాగలక్ష్మి** గారు నిబంధనల మేరకు బ్యాంక్ వారికి బకాయి చెల్లించడంలో విఫలమైనారు కావున అధీకృత అధికారి వారు **ది. 13-06-2025** తేదీన షెడ్యూల్ నందు ఉదహరించిన పూర్తి ఆస్తుల స్వాధీన నోటీసును జారీచేయడం జరిగింది. సదరు స్వాధీనత నోటీసును ఋణగ్రహీతలందరికీ పంపించడం జరిగింది. షెడ్యూలు నందు ఉదహరించిన తనఖా ఉంచబడిన ఆస్తులను అమ్మటానికి నిర్ణయించటం జరిగింది. సెక్యూరిటైజేషన్ చట్టం సెక్షన్ 13(4) ప్రకారం, బ్యాంక్ వారు సదరు ఆస్తులను అమ్మడం ద్వారా వచ్చిన మొత్తం నుండి కాస్ట్‌లు, ఛార్జీలు, ఖర్చులు మరియు ఋణ బకాయి మొత్తాన్ని రాబట్టుకొనబడును.

ఋణ ఖాతాలు **3172720500, 3066219935 మరియు 3626690650** లో తిరిగి చెల్లించాల్సిన మొత్తం బకాయిలు **రూ.19,67,56,357.86** (అక్షరాలా పంతొమ్మిది కోట్ల అరవై ఏడు లక్షల యాభై ఆరు వేల మూడు వందల యాభై ఏడు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే), సెక్యూరిటైజేషన్ యాక్ట్ సెక్షన్ 13(4) క్రింద జారీ చేసిన నోటీసు తేదీ. **13.06.2025.**

"పైన పేర్కొన్న ఋణ ఖాతాలలో తిరిగి చెల్లించాల్సిన మొత్తం బకాయిలు నోటీసు తేదీ. **16-09-2025 నాటికి రూ. 20,52,71,163.86 (అక్షరాలా ఇరవై కోట్ల యాభై రెండు లక్షల డెబ్బై ఒక్క వేల నూట అరవై మూడు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే)** మరియు దానిపై విధించబడే వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలు."

ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల గడువు ముగిసిన తర్వాత ఈ-వేలం నిర్వహించడం ద్వారా విక్రయం నిర్వహించబడుతుంది.

షెడ్యూల్ ఆస్తి:

విక్రయానికి తీసుకురావడానికి ఉద్దేశించిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరాలు ఇక్కడ వివరించబడ్డాయి.

ఆస్తి-1: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, 4వ లైన్, 1వ క్రాస్ రోడ్డు, అశోక్ నగర్, గుంటూరు, డోర్ నెం. 8/7లో విస్తీర్ణం ఎకరా 0-54 సెంట్లు, డోర్ నెం. 8/8లో విస్తీర్ణం ఎకరా 1-33 సెంట్లు, మొత్తం ఎకరా 1.87 సెంట్లు ఇందులో ఉత్తర భాగంలో 240 చ.గజాల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెం.5 లో డోర్ నెం. 5-87-37/4బి గల ట్రిప్లెక్స్ నివాస ఇల్లు శ్రీ యర్రం రాంబాబు, తండ్రి: శ్రీ యర్రం నరసింహారావు మరియు శ్రీమతి యర్రం నాగలక్ష్మి, భర్త: శ్రీ యర్రం రాంబాబు గార్ల పేరున కలదు. ఈ ఆస్తికి హద్దులు: **తూర్పు:** బొందలపాటి శ్రీరాములు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** వై. రాంబాబు మరియు వై. నాగలక్ష్మిల ప్రత్యేక ప్రవేశం మరియు నిష్క్రమణ కోసం వదిలిపెట్టిన మార్గం, **పడమర:** ఎ. హనుమంతరావు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** వి. గాజులక్ష్మి గారికి చెందిన ఆస్తి.

రిజర్వ్ ధర: రూ. 2,60,91,000/- (అక్షరాలా రెండు కోట్ల అరవై లక్షల తొంభై ఒక్క వేల రూపాయలు మాత్రమే).

ఆస్తి-2: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ చేయబడిన ఆస్తి 18 చ.గజాల స్థలం శ్రీ యర్రం రాంబాబు, తండ్రి: శ్రీ యర్రం నరసింహారావు గారి పేరున కలదు. ఈ ఆస్తి గుంటూరు జిల్లా, గుంటూరు, నల్లపాడు సబ్ డివిజన్, 4వ లైన్, శ్యామల నగర్, ఇండియన్ స్ప్రింగ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ సమీపంలో, స్తంభాలగరువు ఏరియా, సంతోషిమాత దేవాలయం వెనుక భాగంలో, డోర్ నెం. 2-14-126/2 సమీపంలో ఉంది. ఆస్తికి హద్దులు: **తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర:** శ్రీ కొండా పిచ్చయ్య గారి ఆస్తి, **ఉత్తరం:** సంతోషిమాత దేవాలయం.

రిజర్వ్ ధర: రూ. 2,98,16,000/- (అక్షరాలా రెండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే).

తేది: 16.09.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: గుంటూరు **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**



కలెక్టర్‌కు సచివాలయ ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాను పల్నాడు జిల్లా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ జెఎసి నాయకులు కొమ్మాలపాటి ప్రతాప్ కుమార్ కోరారు. ఈ మేరకు గురువారం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.25 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు పని చేస్తున్నారని, వీరు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాని చెప్పారు. విద్యార్హతలకు అనుగుణంగా విధులు అప్పగించి, ఇంటింటి సర్వేల నుండి విముక్తి చేయాలని, మాతృ శాఖలకు బదిలీ చేయాలని కోరారు. ఆదివారాలు, పండుగలు, సెలవుదినాల్లో బలవంతపు విధులను ఆపాలన్నారు. నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి, ఎఎఎస్ ప్రకారం ప్రత్యేక ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, రికార్డు అసిస్టెంట్ కేడర్‌ను జూనియర్ అసిస్టెంట్ కేడర్‌గా మార్చాలని, సీనియారిటీ ఆధారంగా పారదర్శక బదిలీలు చేపట్టాలని కోరారు. వీటిపై ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు చెన్నయ్య, కరిముల్లా, ఎం.నాగేశ్వరరావు, ఆంజనేయులు, జయలక్ష్మి, ఆంజనేయులు, ఆనంద్ కుమార్, సాంబశివరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాను పల్నాడు జిల్లా ఎస్పి బి.కృష్ణారావు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేసేందుకు సమర్థవంతంగా తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్, ఎస్పీ చర్చించారు.

విధుల్లోకి నూతన ఎంపిడిఒలు

ప్రజాశక్తి - రెంటచింతల, రాజుపాలెం : రెంటచింతల, రాజుపాలెం మండలాలకు నూతన ఎంపిడిఒలుగా నియమితులైన ఎస్.స్వరూపారాణి, కె.శ్రీనివాసరావు గురువారం విధులు చేపట్టారు. స్వరూపరణా గతంలో నాదెండ్ల మండలంలో పని చేస్తూ రెంటచింతలకు ప్రమోషన్‌పై వచ్చారు. రాజుపాలెం ఎంపిడిఒ శ్రీనివాస రావుకు టిడిపి నాయకులు పి.సాంబశివరావు, జె.కోటేశ్వర రావు, పి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాసరావు, ఎల్.బ్రహ్మ య్య, రాంబాబు, వై.వెంకట్రావు, వి.నాగేశ్వరరావు, టి.సుభాష్, డి.శ్రీనివాసరావు, సిహెచ్.నరసయ్య శుభాకాంక్షలు తెలిపారు.

నేడు వైసిపి 'చలో మెడికల్ కాలేజీ'

ప్రజాశక్తి-సత్తెనపల్లి : జగన్‌మోహన్‌రెడ్డి అనుమతి తెచ్చిన వైద్యకళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తోందని, దీనికి వ్యతిరేకంగా శుక్రవారం చలో మెడికల్ కాలేజీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వైసిపి సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుదీర్ భార్గవ్‌రెడ్డి చెప్పారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకునేంత వరకూ పోరాడతామన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు 30లోగా దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి- రెంటచింతల : ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్)కు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఇఒ-2 శివనాగేశ్వరరావు గురువారం తెలిపారు. డిసెంబర్ 7న పరీక్ష ఉంటుందని, 8వ తరగతి చదువుకున్న వారు అర్హులని చెప్పారు. అర్హత సాధించిన వారికి తొమ్మిదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాలుగేళ్లపాటు ఏడాదికి రూ.12 వేల చొప్పున స్కాలర్‌షిప్‌ను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు.

ఇబ్బందులు పడుతు విధుల నిర్వహణ

- కనీస వేతనాలతోపాటు సంక్షేమ పథకాలను అమలు చేయాలి
- అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా మహాసభ డిమాండ్
- పలు సమస్యలపై తీర్మానాలు ఆమోదం-నూతన కమిటీ ఎన్నిక



మహాసభ సందర్భంగా యూనియన్ జెండావిష్కరణలో ప్రతినిధులు, నాయకులు... ఇన్‌సెట్‌లో నూతన అధ్యక్ష కార్యదర్శులు ప్రసన్న, శాంతమణి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

ఏపీ అంగన్వాడి వర్కర్లను, హెల్పర్లను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని, సంక్షేమ పథకాలనూ వర్తింప చేయాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా మహాసభ డిమాండ్ చేసింది. పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించిన జిల్లా ద్వితీయ మహాసభలో తొలుత యూనియన్ జెండాను జిల్లా అధ్యక్షులు మెట్టిల్డాదేవి ఆవిష్కరించారు. మరణించిన వర్కర్లకు నివాళులర్పించిన అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ అంగన్వాడీలు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. అంగన్వాడీ సమస్యలపై ప్రతిపక్షంలో ఉండగా హామీనిచ్చిన కూటమి ఇప్పుడు పూర్తిగా విస్మరించిందని, బడ్జెట్లో కేటాయింపులూ లేవని విమర్శించారు. నిత్యావసరాల ధరలు పెరుగుతున్నా అంగన్వాడీల జీతాలు మాత్రం 11 ఏళ్లుగా పెరగలేదని, రాజకీయ వేధింపులు మాత్రం పెరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. యాప్‌ల భారం తగ్గించడంతోపాటు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మూడేళ్ల కార్యకలాపాల నివేదికను యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి ప్రవేశపెట్టారు. పలు సమస్యలపై పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాలను మహాసభ ఆమోదించింది. కౌలురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి.మహేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి జి.రజిని, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.ఉమశ్రీ, సిఐటియు పట్టణ నాయకులు ఎం.హరిపోతురాజు, జె.రాజ్‌కుమార్ సౌహార్ద సందేశమిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక

మహాసభలో 24 మందితో జిల్లా నూతన కమిటీని ఎకగ్రీవంగా ఎనుఒ్నకున్నారు. గౌరవాధ్యక్షులుగా జి.మల్లీశ్వరి, అధ్యక్షులుగా ఎఎల్.ప్రసన్న, కార్యదర్శిగా శాంతమణి, కోశాధికారిగా మాధవి ఎన్నికయ్యారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని ఇంకా నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

యుటిఎఫ్ రణభేరి జాతాలో నాయకుల విమర్శ - పలు మండలాల్లో ఉపాధ్యాయుల ఘన స్వాగతం









ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యారంగ సమస్యలతోపాటు ఉపాధ్యాయుల ఆర్థిక అంశాలను పరిష్కరించకుంటే ఉద్యమిస్తామిస్తూనే ఉంటామని యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు ఉద్ఘాటించారు. యుటిఎఫ్ చేపట్టిన రణభేరి ప్రచార జాతా పల్నాడు జిల్లాలో గురువారం పర్యటించింది. ఇందులో భాగంగా చిలకలూరిపేట నుండి నరసరావుపేటకు వచ్చిన జాతాకు యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, ఎం.మోహనరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు, హనుమంతరావు మాట్లాడుతూ విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలవుతున్నా ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. గత ప్రభుత్వం కంటే వేగంగా సంస్కరణలు అమలు చేస్తున్నారని, యాప్‌లు రద్దు చేస్తామని చెప్పి అనేక యాప్‌లతో మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ విధానాల వల్ల ప్రభుత్వ బడుల్లో పిల్లలు ఏటికేడు తగ్గుతున్నారని అన్నారు. బోధనేతర పనులు తగ్గించాలన్నారు. మెరుగైన పిఆర్‌సి ఇస్తామని ఇవ్వలేదని, 4 డిఎలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఆర్థిక బకాయిలు విడుదల చేసి పిఆర్సి కమిటీ వేయాలని, ఐఆర్ 30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై 25న గుంటూరులో జరిగే ప్రదర్శనకు ఉపాధ్యాయులు తరలిరావలని పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులో జాతాకు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. మల్లేశ్వరరావు మాట్లాడుతూ 57 జీవో ప్రకారం 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు ఓపిఎస్‌ను అమలు చేయాలన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక మన్నె పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్దకు జాతా చేసిన సందర్భంగా సమావేశం నిర్వహించారు. మల్లేశ్వరరావు, హనుమంతరావులు మాట్లాడారు. గత ప్రభుత్వం 117 జీవోతో విద్యా వ్యవస్థను చిన్నభిన్నం చేస్తే ఉపాధ్యాయులు ఐక్యంగా పోరాడారని, ప్రస్తుత ప్రభుత్వం అంతకుమించిన దుర్మార్గమైన 21 జీవోను తెచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఆరు పాఠశాలలుగా విభజిస్తే కూటమి ప్రభుత్వం తొమ్మిది రకాలుగా విభజించిందని అన్నారు. ఈ విధానాలతో ప్రభుత్వం పాఠశాలలో మనుగడ ప్రశ్నార్థకమైందని, ఉపాధ్యాయులు మళ్లీ పోరాడక తప్పదని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న యుటిఎఫ్ భవనాన్ని పరిశీలించారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి, మేడికొండూరు

పట్టణంలో పర్యటించిన జాతాలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, మోహన్‌రావు మాట్లాడారు. అనంతరం జాతా గుంటూరు జిల్లాలోని మేడికొండూరులోకి ప్రవేశించింది. సిఐటియు కార్యదర్శి బొట్ల రామకృష్ణ, యుటిఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షులు యు.రాజశేఖర్ స్వాగతం పలికారు. జాతాలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ ఖాసింపీరా, నాయకులు పి.ప్రేమ్‌కుమార్, జెవిడి నాయక్, ఎ.భాగేశ్వరిదేవి, ఉషా సౌరీరాణి, రవిబాబు, ఎన్.సుందర్రావు, అజయ్ కుమార్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, జి.విజయ సారధి, జమాల్, ఎ.శ్రీనివాసరావు, ఎ.నాసర్‌రెడ్డి, వి.నాగేశ్వరరావు, టి.అరుణ్‌కుమార్, చిన్నం శ్రీనివాసరావు, శేషగిరి, వెంకటరావు, ఠాగూర్, శశిరెడ్డి, బాలశౌరెడ్డి, బాష, వైయస్సార్, జి.వినోద్, కె.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




మేడికొండూరులో స్వాగతం...

భూములు తీసుకుని మోసం

ప్రజాశక్తి - కారంపూడి

మా ప్రాంతంలో ఫ్యాక్టరీ నిర్మిస్తే పిల్లలకు ఉపాధి దొరుకుతుందనే నమ్మకంతో నాడు తక్కువ ధరలకే భూములిస్తే ఫ్యాక్టరీ నిర్మాణం తర్వాత యాజమాన్యం మోసం చేసిందని శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ ఎదుట చినగార్లపాడు, గాదెవారిపల్లి, ఇనుపరాజుపాల్లి గ్రామాలకు చెందిన బాధిత రైతులు గురువారం ఆందోళన చేపట్టారు. రెండు పంటలు పండే భూముల్ని ఫ్యాక్టరీకి ఇచ్చామని, శాశ్వత ఉద్యోగాలు, మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ, జీవనోపాధి తదితర హామీలను ఇచ్చిన యాజమాన్యం అవేమీ చేయడం లేదని, ఇదేమని అడిగితే దౌర్జన్యం, అక్రమ కేసులకు పాల్పడుతోందని మండిపడ్డారు. దాచేపల్లి మండలం పెద్దగార్లపాడులో సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టగా దానికి సంబంధించిన మైనింగ్ భూములు కారంపూడి మండలంలోని తమ గ్రామాల్లో ఉన్నాయని, ఫ్యాక్టరీ యాజమాన్యం వెంటనే స్పందించి హామీలను నెరవేర్చాలని టిడిపి నాయకులు జి.సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు.



అనారోగ్య లక్షణాలుంటే తక్షణం ఆస్పత్రికి వెళ్లండి

తుళ్లూరు పిహెచ్‌సిని అకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ తమీమ్ అన్సారియా



తుళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో వైద్య సేవలను మెరుగుపర్చాలని,ప్రజావసరాలకు అనుగుణంగా వైద్యులు, సిబ్బంది నియామకానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియాను గ్రామస్తులు కోరారు. గురువారం కలెక్టర్ రాజధాని ప్రాంతం తుళ్లూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు చేశారు. వైద్య సేవలపై వైద్యాధికారి డి శ్రీనివాస్‌తో మాట్లాడారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు వివరాలను రిజిస్టర్‌లో తనిఖీ చేశారు. హాజరు బాగుండటంతో సంతప్తి వ్యక్తం చేశారు. మందుల నిల్వలు, ట్యాబ్లెట్స్, ఇంజక్షను లు వాడకం, కాల పరిమితి వివరాలు పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో ముఖాముఖి మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీసారు. రాత్రి సమయంలో సెక్యూరిటీ ఉంటే బాగుంటుందని, సామాజిక ఆసుపత్రి స్థాయికి పెంచాలని స్థానికులు కోరారు. సి.హెచ్.సి వలన రేయింబవళ్ళు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రజలు తెలియజేయగా వాటిపై చర్యలు చేపడతామని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వ్యాధులు ప్రబల కుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. మరగ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, చేతులు శుభ్రం చేసుకోవాలని ఆమె సూచించారు. అనారోగ్య లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్లాలని చెప్పారు. ఏ ప్రాంతంలో అయినా ఎక్కువగా జ్వరాలు లేదా ఇతర లక్షణాలు కనిపిస్తే తక్షణం ఇంటింటి సర్వే చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా అమరావతి జెఎసి నాయకులు కాటా అప్పారావు, నాగబాబు,కంతేటి తిరుమల బాబు సమస్యలను కలెక్టర్ కు వివరించారు. రాజధాని దష్ట్యా తుళ్లూరులో ఆరేళ్ళ క్రితం రూ 4 కోట్ల వ్యయంతో సామాజిక ఆరోగ్య కేంద్రం (30పడకల ఆసుపత్రి)ని నిర్మించి వైద్యులు, సిబ్బందిని మాత్రం నియమించలేదన్నారు. పరిసర గ్రామాల ప్రజలతో పాటు రాజధాని నిర్మాణానికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వేలాదిమంది కార్మికులు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తారని, కానీ తగినంత మంది వైద్యులు లేరని చెప్పారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలం కావడంతో కేవలం ఇద్దరు డాక్టర్లు, సిబ్బంది 30 పడకల ఆసుపత్రిలో ఉంటూ వైద్యం అందిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సామాజిక ఆరోగ్య కేంద్రంకు మాత్రం వైద్యుల నియామకం జరగడం లేదన్నారు.రాజధాని దృష్ట్యా సామాజిక ఆరోగ్య కేంద్రంలో పూర్తి స్థాయిలో వైద్యం అందేలా అవసరమైన వైద్యులు,సిబ్బందిని నియమించాలని, రాత్రి వేళల్లో డాక్టర్లు అందుబాటులో ఉండాలని,108 వాహనం ఎప్పుడూ సిద్ధంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఖాళీ పోస్టుల భర్తీకి కృషి చేస్తామని చెప్పారు.

పిఆర్‌సి ప్రకారం జీతాలు చెల్లించాలని మున్సిపల్ కార్మికుల ధర్నా





ధర్నా చేస్తున్న కార్మికులు,నాయకులు, అనంతరం అధికారులకు వినతి

ప్రజాశక్తి మంగళగిరి

మున్సిపల్ కార్మికులకు పిఆర్‌సి ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ మంగళగిరి తాడేపల్లి సంస్థ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం గేటు ఎదుట ధర్నా, అనంతరం అడిషనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం రవి, వివి జవహర్లాల్, సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ ప్రసంగించారు. గత జులైలో జరిగిన సమ్మె కాలానికి ప్రభుత్వం జీతాలు చెల్లిస్తామని ప్రకటించినప్పటికీ ఇంతవరకూ చెల్లించలేదన్నారు. సమ్మె సందర్భంగా ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలేదని విమర్శించారు పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. పదేళ్ల సర్వీసు ఉన్నవారికి ఉద్యోగ విరమణ చేస్తే రూ.75 వేలు ఆర్థికసాయం, దహన సంస్కారాలకు ఇచ్చే మొత్తం రూ.20 వేలకు పెంచడం, ఎక్స్‌గ్రేషియా రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంపు వంటి హామీలు, పర్మినెంట్ ఉద్యోగులకు డిఎ బకాయిలు, సరెండర్ లీవ్స్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి హామీలకు నేటికీ ఉత్తర్వులు జారీ జారీ చేయలేదని విమర్శించారు. అనేక పర్యాయములు మంత్రులకు, అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. ఈఎస్ఐ కార్డులు మంజూరు చేయడం లేదని విమర్శించారు. చెప్పులు, సబ్బులు, నూనెలు, బట్టలు ఇవ్వడం లేదని అన్నారు. సంక్షేమ పథకాలు అమలకు కూడా నోచుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి వెంకటేశ్వర్లు, తాడేపల్లి మండలం రూరల్ నాయకులు పి కృష్ణ, ఫెడరేషన్ నాయకులు దుర్గ, కృష్ణ, కే వెంకటేశ్వరమ్మ, ఓ రామారావు, పి ఆదిలక్ష్మి, ఏ నారాయణ, ఎం స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎం విద్యార్థులు నైపుణ్య పోటీల్లో పాల్గొనాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న విసి, ప్రేమ్‌కుమార్ తదితరులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎన్ఎస్డీసీ) ఆధ్వర్యంలో ఏటా దేశ వ్యాప్తంగా జరిగే వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్లలో ఏపీ ఎస్ఆర్ఎంవర్సిటీ ఇంజినీరింగ్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ రాష్ట్ర పర్యవేక్షణ అధికారి ప్రేమకుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధులతో కలిసి గురువారం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీని సందర్శించిన ప్రేమ్ కుమార్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్‌ను కలిసి పోటీల గురించి వివరించారు. ఎన్ ఎస్ డి సి ఆధ్వర్యంలో ఏటా ఈ పోటీలు జరుగుతాయని, ఈ ఏడాది జిల్లా, జోనల్, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో నిర్వహిస్తున్నారన్నారు. వయస్సు, చదువులను ప్రామాణికంగా తీసుకుని సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, త్రిడి ఏనిమేషన్ వంటి 48 ట్రేడుల్లో ప్రతిభ చూపే విద్యార్థులు పోటీల్లో పాల్గొన వచ్చన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు ఈ నెల 30వ తేదీ లోగా తను పేర్లను ఆన్లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సటర్ సతీష్ కుమార్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ సీఆర్సీఎస్ డైరెక్టర్ డాక్టర్ వివేకానందన్, ఏజీఎం అంజరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని సిపిఎం సంతకాలు సేకరణ



కొండపాటూరు లో వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-పెదనందిపాడు

కాకుమాను మండలంలోని వివిధ గ్రామాలలోని స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు అధికారులను కోరారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో కొమ్మూరు, గార్లపాడు, కాకుమాను, కొండపాటూరు గ్రామాలలో పర్యటించారు. స్థానిక సమస్యలపై ప్రజలతో మాట్లాడుతూ, సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో మురుగు నీటి సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. తాగు, వాడుక నీటి చెరువులు బాగు చేయాలని, బ్లీచింగ్ పౌడర్, సున్నం చెరువులలో వేయాలని కోరారు. దెబ్బతిన్న రోడ్లు వేయాలని, రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం కొనుగోలు చేయాలని, ఎరువుల కొరత లేకుండా, రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని కోరారు. కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు, ప్రభుత్వ పథకాలు అందజేయాలన్నారు. గుంటూరు ఛానల్ పొడిగింపునకు నిధులు కేటాయించి వెంటనే పనులు పూర్తి చేయాలని కోరారు. అర్హులైన అందరికీ సామాజిక పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. కొండపాటూరు గ్రామంలో ఎస్టీ కాలనీలో అర్హులైన అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కమ్యూనిటీ హాలు నిర్మించాలని, ఎస్సీ స్మశాన వాటికకు దారి వేయాలని కోరారు. ముస్లిం స్మశాన వాటికకు ఊరు బయట స్థలం కేటాయించాలన్నారు. కాకుమాను గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురు చెరువు కట్టమీద నివసిస్తున్న 11 కుటుంబాలకు చెందిన ఎస్టీలు అందరికీ ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇళ్ల స్థలాలు అందించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కొమ్మూరు గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, మంచి నీరు కొనుక్కొని తాగాల్సి వస్తుందని, ఫిల్టర్ బెడ్లు బాగు చేసి పంచాయతీ నీరు అందించాలని కోరారు. ఎస్సీ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు బాగు చేయాలని కోరారు. గార్లపాడు గ్రామం వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉందని, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొమ్మూరు నుంచి గార్లపాడు వరకు తారు రోడ్డు వెయ్యాలని కోరారు. సంతకాల సేకరణ అనంతరం కొమ్మూరు, గార్లపాడు, కాకుమాను, కొండపాటూరు సచివాలయాలలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం సభ్యులు కొత్త వెంకటశివరావు, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు యుటిఎఫ్ రణభేరిని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పొన్నూరు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న విజయవాడలో జరిగే "రణభేరి" కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సన్నద్ధ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులతో జరిగే కార్యక్రమానికి ఉపాధ్యాయులు తప్పక హాజరుకావాలని యుటిఎఫ్ నాయకులు పివి శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జిల్లా నాయకులు గుంటూరు నుండి బయలు దేరి మధ్యాహ్నం 12.30 లకు పొన్నూరు యుటిఎఫ్ ఆఫీసు వద్దకు చేరు కుంటారని ఆయన తెలిపారు . గుంటూరు జిల్లా రణభేరి కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, మరియు మాజీ శాసనమండలి సభ్యులు కె.యస్.లక్మణరావు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. అనంతరం పట్టణంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరసన ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని, ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



కాకుమాను సబ్ రిజిస్ట్రార్ కు వినతిపత్రం అందజేస్తున్న లేఖరులు

నేడు, రేపు దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్

కాకుమానులో సబ్‌రిజిస్ట్రార్‌కు వినతి

ప్రజాశక్తి- పెదనందిపాడు

ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన లోపభూయిష్టమైన 2.0 విధానం వల్ల ప్రజలకు, దస్తావేజు లేఖర్లకు విపరీతమైన అసౌకర్యం కలుగుతోందని కాకుమాను దస్తావేజు లేఖరులు తెలిపారు. సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 19, 20 తేదీలలో పెన్ డౌన్ చేయుచున్నామని తెలిపారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరులు సబ్‌రిజిస్ట్రార్‌కు గురువారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆధార్ ఒ.టి.పి. లు బహిర్గతం చేయడానికి లబ్ధిదారులు సంకోచిస్తున్నారని, ఆటో మ్యూటేషన్ సిస్టం చాలా మంచిదే కానీ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ, రెవెన్యూ శాఖలల్లో సమన్వయ లోపం వల్ల లబ్ధిధారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పబ్లిక్ డేటా ఎంట్రీ (పి.డి.ఈ) విధానానికి లబ్ధిదారులు, దస్తావేజు లేఖరులకు వ్యతిరేకం కాదని, కాని సాఫ్ట్వేరు లోపాలను సరిదిద్దాలని కోరుతున్నామన్నారు. .లబ్ధిధారులకు అవగాహన కల్పించేందుకుగాను, ఈ నెల 19,20 తేదీల్లో పెన్‌డౌన్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని లబ్ధిదారులు సహకరించాలని వారు కోరారు.



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సమస్యల పరిష్కారానికి అంగన్వాడీల వినతి

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్వాడీలకు ప్రతినెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లించాలని, రెంట్, కరెంటు బిల్లులు ప్రతినెల ఇవ్వాలని, వర్కర్ పోస్ట్ ఖాళీ అయిన చోట హెల్పర్‌కి ప్రమోషన్ ఇవ్వాలని, ఖాళీ అయిన హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలని, పోషణ ట్రాకర్ రిజిస్ట్రేషన్ తరువాత కూడా గార్డియన్‌ని ఆక్టివేట్ చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడికి గురువారం వినతిపత్రం అందజేశారు. బిఎస్ యాప్‌లో క్లోజింగ్ సరిగ్గా కట్ అవటం లేదని, దానిని సరిచేయాలని, తెనాలి ప్రాజెక్టు కొలకలూరు సెక్టార్లో హెల్పర్ అకౌంట్ సమస్య వలన రెండు నెలలు జీతం పడలేదని పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు జి.రమణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.ధనలక్ష్మి, ఏ.వి.ఎన్. కుమారి తదితరులు పాల్గొన్నారు.



క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహణ

ప్రజాశక్తి - వెల్దుర్తి

విద్యార్థులలో సృజనాత్మకత, టాలెంట్ గుర్తించడానికి వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెల్దుర్తి హారిక– ఈ–టెక్నో, పాఠశాలలో గురువారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ వర్తమాన, జనరల్ నాలెడ్జ్‌పై ఈ పోటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నా రన్నారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులను అభినంది ంచారు. వివిఎన్ఆర్ బాల విజ్ఞాన వికాస కేంద్ర శిక్షకులు ఇరువంటి శ్రీనివాసరావు క్విజ్ మాస్టర్‌గా వ్యవహరించారు. రిటైర్డ్ హెచ్ఎం స్వరూప పర్యవేక్షరాలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హారిక ఈ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ హారిక మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



పొలాన్ని సందర్శించిన అమలకుమారి

ప్రకృతి వ్యవసాయం ఆదర్శం

ప్రజాశక్తి - వెల్దుర్తి

ప్రకృతి వ్యవసాయ ఆదర్శమని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి అన్నారు. గురువారం మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన రైతు గంగాధర్ రెడ్డి పొలాన్ని ఆమె సందర్శించారు. ఎటువంటి రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. ఆయన 10 ఎకరాల పొలంలో ద్రవజీవామృతం, ఘనజీవామృతం వంటి సహజ పదార్థాలను ఉపయోగిస్తూ, నేల ఆరోగ్యాన్ని పెంపొందించి, ఉత్పత్తి ఖర్చులు తగ్గిస్తూ, ఆదాయాన్ని పెంచుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బాలాజీ గంగాధర్, మాచర్ల డివిజన్ సిబ్బంది, ఇతర రైతులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలి

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని గుంటూరు /పల్నాడు జిల్లా సాధన సమితి కన్వీనర్ అట్లూరి విజయకుమార్ కోరారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ జాషువా ఒక ప్రాంతానికో ఒక రాష్ట్రానికో పరిమితమైన కవి కాదని, దేశం గర్వించదగ్గ జాతీయ కవీశ్వరుడు జాషువా అని కొనియాడారు. ఈనెల 22 చిలకలూరిపేటలో, 25న మాచర్ల, గురజాల నియోజకవర్గాలలో కుల మత ప్రాంత రాజకీయాలకు అతీతంగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. విలేకరుల సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి- రెంటచింతల

మండలంలోని గ్రామ సచివాలయాల్లో ఆటో, క్యాబ్ డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలని ఈవోపిఆర్డి బాబూలాల్ గురువారం తెలిపారు. వాహనంపై ఎటువంటి పెండింగ్ చలానాలు ఉండకూడదు అన్నారు.

జాబ్ మేళా 27కు వాయిదా

ప్రజాశక్తి - మాచర్ల

ఈనెల 20వ తేదీన జరగాల్సి జాబ్‌మేళా వాయిదా పడిందని పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ. తమ్మాజి రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.జె.లక్ష్మి కుమారి తెలిపారు. తిరిగి 27వ తేదీన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

వంతెన నిర్మాణం పూర్తయ్యేదెప్పుడో..



అసంపూర్తిగా ఉన్న వంతెన నిర్మాణ పనులు

ప్రజాశక్తి - అమరావతి

పెదమద్దూరు వాగుపై వంతెన నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందని స్థానికులు వాపోతున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అమరావతి పుణ్యక్షేత్రానికి కేవలం 10 కిలో మీట్ల రూరంలోనే పెదమద్దూరు వాగు ప్రవహిస్తోంది. విజయవాడ నుండి ప్రతినిత్యం అమరావతికి బస్‌లు, ఇతర వాహనాలు వందల సంఖ్యలో తిరుగుతూ ఉంటాయి. అమరావతి నుండి విజయవాడ వెళ్ళే మార్గంలో పెదమద్దూరు గ్రామం వద్ద పెద్ద వాగు ప్రవహిస్తూ ఉన్నది. ఈ వాగు మీద గతంలో నిర్మించిన వంతెన కూలిపోయేందుకు సిద్దంగా ఉంది. మూడు సంవత్సరాల క్రితం ఈ వాగుమీద ఎత్తైన వంతెన నిర్మాణం చేయడం, అమరావతి నుండి తుళ్ళూరు వరకు రోడ్‌ను డబల్ రోడ్‌గా విస్తరించి నిర్మించడానికి పూనుకున్న ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. కానీ నేటి వరకు వంతెన నిర్మాణం పూర్తి కాలేదు. రోడ్ నిర్మాణం జరగలేదు. వర్షం కురిసినప్పుడు విజయవాడ నుండి వచ్చే బస్‌లు పెదమద్దూరు నుండి వెనుదిరుగుతున్నాయి. అమరావతి వెళ్లాల్సిన ప్రయాణికులు అధిక మొత్తంలో డబ్బు చెల్లించి, చావపాడు, ఎండ్రాయి, నరుకుళ్ళపాడు ద్వారా ఆటోలలో ప్రయాణించి అమరావతి చేరుకుంటున్నారు. ప్రతిసంవత్సరం ఇదే తంతు కొనసాగుతుంది. అనేక వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఈ వంతెన నిర్మాణం, తుళ్ళూరువరకు రోడ్ విస్తరించి చేయవలసిన నిర్మాణం విషయంలో నాయకులుగానీ అధికారులుగానీ చొరవ చూపకపోవడం విడ్డూరంగా ఉన్నది. ఈ ప్రాంతంలో బిల్డప్ ఎక్కువ, బిజినెస్ తక్కువ అని చెప్పడం సమంజసంగా ఉంటుందేమో. నాయకులు, అధికారులు వెంటనే స్పందించండి. వంతెన నిర్మాణం, రోడ్ విస్తరణ కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



సత్తెనపల్లిలో నిరసన

పిఆర్‌సి ప్రకారం జీతాలివ్వాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి, పిడుగురాళ్ల

తమకు 12వ పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, దాని ప్రకారం జీతాలివ్వాలని మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ అంశంతోపాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం 23న విజయవాడలో విజయవాడలోనూ ధర్నా చేస్తామన్నారు. ఈ మేరకు సత్తెనపల్లి, పిడుగురాళ్లలోని మున్సిపల్ కార్యాలయాల వద్ద గురువారం ధర్నాలు చేశారు. సత్తెనపల్లిలో సిఐటియు పట్టణ కన్వీనర్ జె.రాజ్‌కుమార్, పిడుగురాళ్లలో సిఐటియు మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు మాట్లాడారు. గత జులైలో జరిగిన సమ్మె కాలానికి జీతం చెల్లిస్తామనే హామీని ప్రభుత్వం నెరవేర్చుకోవాలన్నారు. పదేళ్ల సర్వీస్ ఉన్న వారికి రిటైర్మెంట్ చేస్తే రూ.75 వేల ఆర్థిక సహాయం, పదేళ్లకు మించితే ఒక్కో ఏడాదికి అదనంగా రూ.2 వేలు ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని, చనిపోయిన వారి అంత్యక్రియల కోసం రూ.20 వేలు, ఎక్స్‌గ్రేషియో రూ.7 లక్షలు, సంక్షేమ పథకాల అమలు తదితరాలను అంగీకరించి కూడా ఇప్పటికీ జీవోలు ఇవ్వలేదని విమర్శించారు. పెరుగుతున్న పట్టణ విస్తీర్ణానికి అనుగుణంగా కార్మికులను పెంచకపోవడంతో ఉన్న కార్మికులే పనిభారం మోస్తున్నారని చెప్పారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 23న విజయవాడలో నిర్వహించే ధర్నాకు కార్మికులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం పిడుగురాళ్లలో శానిటరి ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ వి.సురేష్‌నాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు వి.చంద్రకళ, కార్మికులు సత్యవతి సుశీల, దుర్గ, సునీత, చిన్న వెంకటేశ్వర్లు, పార్వతి, లక్ష్మి, వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ పాల్గొన్నారు.



పిడుగురాళ్లలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

రాష్ట్రస్థాయి పోటీలకు లయోలా విద్యార్థులు

ప్రజాశక్తి - వినుకొండ

గుంటూరు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో జరిగిన అథ్లెటిక్స్ మీట్‌లో తమ విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని లయోలా హైస్కూల్ కరస్పాండెంట్ రెవ ఫాదర్ జ్ఞానదేవన్ ఎస్.జె.తెలిపారు. ఈ సందర్భంగా గురువారం అభినందన సభ ఏర్పాటు చేశారు. జ్ఞానదేవన్ మాట్లాడుతూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయోలా హై స్కూల్ హెడ్ మాస్టర్ రెవ: ఫాదర్ అవినాష్, ఫాదర్ లియో ఎస్.జె., రెవ. ఫాదర్ మరియు జోసఫ్ బ్రదర్ జాన్, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.కొండలు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో తడి, పొడి చెత్త, ప్రమాదకర చెత్త నిర్వహణపై ప్రజలకు అధికారులు గురువారం అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 17 నుండి అక్టోబర్ 2వరకు స్వచ్ఛతహి సేవ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ జయప్రదం చేయాలని కోరారు. స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి కరీముల్లా, మణికంఠ వెల్ఫేర్ అసిస్టెంట్ శివమ్మ, మహిళా పోలీస్ మహిళలు, గ్రామ ప్రజలు, ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారుతి, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

త్రోబాల్ పోటీల్లో ఆర్‌విఎస్‌సివిఎస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్కూల్ స్పోర్ట్స్ అసోసియేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఈ నెల 13, 14 తేదీలలో జరిగిన క్రీడా పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ జట్టులో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్. ఇంగ్లీష్ మీడియం హెచ్ఎం షేక్ గొలుసులు అజాం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా స్కూలులో ఏర్పాటు చేసిన అభినందన సభలో చిలకలూరిపేట విద్యా సంఘం ప్రెసిడెంట్ తేళ్ల సుబ్బారావు, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మైలవరపు శివానంద కుమార్ పిల్లలను అభినందించారు. అభినందన సభలో పి.ఈ.టి జి.అజిత, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యా కేంద్రం విద్యార్థులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : రాష్ట్ర స్థాయి పోటీలకు సత్తెనపల్లి విద్యా కేంద్రం జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 19 ఫుట్ బాల్, సెపక్ తక్రా ఎంపికలో 11మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అభినందన సభ గురువారం నిర్వహించారు. విద్యాకేంద్రం జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాల డెరైక్టర్ నిమ్మగడ్డ వెంకట్రావు అభినందించారు. ఈనెల 22నుండి 24వరకు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి రాష్ట్రానికి, పల్నాడు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

రైతులకు ఈ వర్షాలు మంచివే

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : మాచర్ల మండల పరిధిలో ఇటీవల కురిసిన, కురుస్తున్న వర్షాలు రైతులకు మేలుచేసేవేనని మండల వ్యవసాయాధికారిణి పాపకుమారి గురువారం తెలిపారు. ఈ వర్షాలు ముదురు పత్తి సాగుకు కొద్దిపాటి నష్టం తప్పా మిగితా పంటలకు ఎటువంటి నష్టం లేదన్నారు. ముఖ్యంగా మిర్చి పంటకు ఈ వానలు లాభదాయక మన్నారు. పంట యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, వ్యవసాయాధికారుల సూచనలు మేరకు పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.

వీరనాట్యం కళాకారులను గుర్తించండి

ప్రజాశక్తి - మాచర్ల : కవులు, రచయితలు, వీరనాట్యం కళాకారుల కళను గుర్తించి ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణా సమితి అధ్యక్షులు గురజాల అప్పారావు కోరారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి కవులు, రచయితలు, వీర నాట్యం కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి సమాజ మార్పు కోసం కృషి చేస్తున్నారన్నారు. తమ తమ కళలను నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారిని ప్రభుత్వం గుర్తించి జీవోను జారీ చేయాలన్నారు. ఇటీవల జరిగిన విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ప్రజాసేవా రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బెజ్జంకి జగన్నాథాచార్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సుతారం వాసు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాలలో స్వచ్ఛతపై అవగాహన

ప్రజాశక్తి - చిలకలూరిపేట: స్థానిక పోలిరెడ్డిపాలెంలోని మున్సిపల్ పాఠశాలలో స్వచ్ఛత పక్వాడలో భాగంగా 16వ తేదీన స్వచ్ఛ సపోర్ట్స్ డే, 17, 18 తేదీల్లో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు పి.శైలజ గురువారం తెలిపారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎఎన్ఎం ధనలక్ష్మి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతకై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్య భద్రత అని అందరు గుర్తుంచు కోవాలన్నారు. హ్యాండ్ వాషింగ్ గు రించి టాయిలెట్లు ఉపయోగాలను వివరించారు. పరిశీలన తరగతి గది శుభ్రంగా ఉంచుకోవడం, డస్ట్ బిన్ వినియోగించు కోవ డం. నీటి పరిరక్షణకై జల శక్తి అభి యాన్ వర్షపు నీటిని పట్టి ఉంచటం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయు యులు పోటు శ్రీనివాసరావు, జి. ఆదిలక్ష్మి, కె.అరుణ, సిహెచ్.నవ్యశ్రీ పాల్గొన్నారు.

తాగునీటి మోటారును బాగుచేయండి



నిరుపయోగంగా ఉన్న బోరు

ప్రజాశక్తి -మాచర్ల

పట్టణంలోని 8వ వార్డు కళాకారుల కాలనీలో త్రాగునీటి బోరు చెడిపోయి 20 రోజులు అవుతుందని, దాంతో కాలని వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పద్మ కుమారి, ఆదిలక్ష్మి, ఉప్పుతోళ్ల అచ్చమ్మ, వెంకటేశ్వర్లు, రమేష్ నాయక్, ఆశాబి, గురవమ్మ, వరలక్ష్మి లు తెలిపారు. మోటారు రిపేర్లుకు పంపించామని అంటున్నారని కానీ ఇంతవరకు మరమ్మత్తులు చేయటానికి ఎవరూ రాలేదని చెప్పారు. కాలనీలో ఏరోజుకారోజు కూలీ చేసుకుని జీవనం సాగించే కుటుంబాలేనని, త్రాగునీరు కోసం పని మానుకొని దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని వాపోయారు. అధికారులు త్వరగా స్పందించి మోటారు బాగుచేసి చేసి తాగునీరు అందివ్వాలని కాలని వాసులు కోరుతున్నారు.

యూరియా కొరతతో రైతుల ఇక్కట్లు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండల కేంద్రం, స్థానిక గ్రామాలలో 13 రైతు భరోసా కేంద్రాలలో యూరియా కొరతతో రైతులు ఇక్కట్లు పడుతున్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు క్యూ లైన్లలో నిలబడినా దొరకని పరిస్థితి నెలకొంది.నాలుగు ఎకరాల పొలం వేసిన కౌలు రైతులకు రెండు ఎకరాల సొంత భూమి పండించే రైతులకు కేవలం ఒక్క యూరియా కట్ట మాత్రమే అధికారులు ఇస్తున్నారు. కౌలు రైతులకు పొలం పాస్ బుక్ జిరాక్స్ ఇస్తే గాని ఒక కట్ట యూరియా ఇస్తున్నారని వారు వాపోతున్నారు. పాసు పుస్తకం లేకపోతే ఒక్క కట్ట కూడా ఇవ్వడం లేదు. అటు రైతుకి కౌలు రైతు కౌలు చెల్లించి ఆరుగాలం కష్టపడి శ్రమించి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి చివరకు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వ ధర యూరియా కట్ట 275 రూపాయలు ఉండగా మార్కెట్లో ప్రైవేటుగా యూరియా కట్ట తో పాటు పురుగుల మందు రెండు కలిపి 600 రూపాయలు ఖర్చు అవుతోంది. ఈ పరిస్థితుల ప్రభావంతో రైతులు కౌలు రైతులు పంటలు పండించాలా ఆత్మహత్యలు చేసుకోవాలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు, రైతు భరోసా కేంద్రాలలో దొరకని యూరియా బయట మార్కెట్లో ఎలా దొరుకుతుందని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. చిన్ననాటి నుండి భూమిని నమ్ముకొని వ్యవసాయమే జీవనాధారంగా బతికే తమకు వేరొక పని చేసుకోవడం రాదని వాపోతున్నారు. ఈ విషయంపై ఫిరంగిపురం మండల వ్యవసాయ అధికారిని వివరణ కోరగా 549.2 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే 149.2 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, 180 మెట్రిక్ టన్నుల డిఏపి అవసరమైతే 60 మెట్రిక్ టన్నుల డిఏపి వచ్చిందని తెలిపారు. దీనిని 13 గ్రామాల రైతు భరోసా కేంద్రాలలో సర్దుబాటు చేశామని తెలిపారు.



రైతు భరోసా కేంద్రం వద్ద రైతుల పడిగాపులు

22న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక విటిజేఎం & ఐవిటి ఆర్ డిగ్రీ కాలేజీలో ఈ నెల 22న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్న జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ గురువారం తెలిపింది. 22వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ మేళా జరగనుంది.

సురక్షితమైన మంచినీరు అందించాలి

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించాలని గ్రామీణ నీటి సరఫరా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ప్రజలకు అందించే పంచాయతీ మంచినీటి పైప్ లైన్ లీకులను గుర్తించి సరిచేశారు. మంచాల, తోట్లపాలెం, శ్రీరంగపురం, వేజెండ్ల, వీరనాయకునిపాలెం, వడ్లమూడిలోని వడ్లమూడి, గౌడ పాలెం, గరువుపాలెంలో రక్షిత మంచినీటి పథకానికి సంబంధించిన వాటర్ ట్యాంకులు, బోర్లు, పైప్ లైన్లు పరిశీలించారు. 7 చోట్ల కొద్దిపాటి లీకులను గుర్తించినట్లు తెలిపారు.గ్రామాల్లోని రక్షిత మంచినీటిని ప్రతి ఫిల్లింగ్ ట్యాంకు రేసిడ్యువల్ క్లోరినేషన్ చేసి సిబ్బంది తాగి చూసిన తర్వాత ప్రజలకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంసిఓ , ఎస్‌బిఎం, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , వాటర్ ట్యాంక్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

20న మండల ప్రజాపరిషత్ సమావేశం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఈనెల 20వ తేదీన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న ఇన్‌చార్జి ఎండివో రవిబాబు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు షేక్ షహేలనర్గీస్ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. సభలో ఫిరంగిపురం మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష, గ్రామీణ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కార మార్గాలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అనుమతించిన తదితర ముఖ్య అంశాలపై సమగ్రంగా చర్చిస్తామని వివరించారు.

నేడు చలో మెడికల్ కాలేజ్

ప్రజాశక్తి - తెనాలి

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు వైసిపి రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు శుక్రవారం చలో మెడికల్ కళాశాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు, నియోజకవర్గ అధికార ప్రతినిధి అక్కిదాసు కిరణ్ కుమార్ చెప్పారు. స్థానిక లెక్చరర్స్ కాలనీలోని వైసీపీ కార్యాలయంలో గురువారం కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు కూటమి ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాన్ని నిరసిస్తూ కార్యక్రమం చేపట్టామని, పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మెడికల్ కళాశాల వద్ద జరిగే ఆందోళన జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బడుగు కోటయ్య, పల్లె రోహిత్ శ్యామ్యూల్, ఎన్ అభిషేక్, కమాధుల స్వామి, దర్శి రవితేజ, మధిర రవితేజ, పి హోసన్న తదితరులు పాల్గొన్నారు.

విజె డిగ్రీ కళాశాలలో కృత్రిమ మేధస్సుపై వర్క్‌షాప్

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక విజె డిగ్రీ కళాశాలలో కృత్రిమ మేధస్సుపై రెండు రోజుల వర్క్‌షాప్ గురువారం ప్రారంభమైంది. గురు, శుక్రవారాలలో ఈ వర్క్‌షాపు నిర్వహిస్తున్న కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ప్రగడ రాజశేఖర్ తెలిపారు. యుఎస్ఎలోని ప్రముఖ ఐటీ దిగ్గజం కాప్‌జెమినిలో అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న జి.ప్రసన్న కుమార్ నేతృత్వంలో జరిగే ఈ వర్క్‌షాప్ "పని యొక్క భవిష్యత్తు ఏ.ఐ. పరిశ్రమలను ఎలా విప్లవాత్మకంగా మారుస్తోంది" ఏ.ఐ. మరియు మెషిన్ లెర్నింగ్, ట్రెండ్‌లు మరియు అప్లికేషన్‌లు" వంటి అంశాలను కవర్ చేస్తుందని రాజశేఖర్ తెలిపారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ పరిశ్రమలపై ఏఐ ప్రభావం, తాజా ట్రెండ్‌లు, అప్లికేషన్‌లను అన్వేషించడం అనే అంశాలపై ఉంటుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు అనేది మెషీన్లలో మానవ మేధస్సు యొక్క అనుకరణను సూచిస్తుందని, ఇవి సాధారణంగా మానవ మేధస్సు అవసరమయ్యే అభ్యాసం, సమస్య-పరిష్కారం, అవగాహన, నిర్ణయం తీసుకోవడం మరియు సహజ భాషా ప్రాసెసింగ్ వంటి పనులను నిర్వహించడానికి ప్రోగ్రామ్ చేయబడ్డాయని తెలిపారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అవ్వారి సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ జి.లక్ష్మి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసన్నకుమార్

ఆస్తి పన్ను వసూలు వేగవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి - తెనాలి

ఆస్తి పన్ను వసూలు వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ సంబంధిత అధికారులను ఆదేసించారు. గురువారం రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో నూతనంగా పన్ను విధించాల్సిన భవనాలు, ఖాళీ స్థలాలు తక్షణమే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్తగా పన్ను నిర్ధారించవలసిన వాటిని గుర్తించి టాక్స్ విధించాలని, అలాగే పెండింగ్ పన్ను బకాయిలను నెలాఖరులోగా వసూలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ ఆఫీసర్ రాంప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పినపాడు రైల్వే గేట్ ప్రాంతంలో

మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి - తెనాలి

తెనాలి-చెన్నై రైలు మార్గంలో పట్టణంలోని పినపాడు రైల్వే గేట్ ప్రాంతంలో పట్టాల మధ్య గుంతలు ఏర్పడి వాహన చోధకులు ప్రమాదాలకు గురవుతున్నారని, రైల్వే అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రమాదకరంగా ఉన్న రైలు గేటు పరిసరాలను గురువారం పరిశీలించిన నాయకులు సౌత్ సెంట్రల్ రైల్వే పర్మినెంట్ వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్‌కు వినతి పత్రం సమర్పించినట్లు సిపిఎం తెనాలి ఏరియా కార్యదర్శి కె బాబు ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ హుస్సేన్ వలి, శివాజీ పాల్గొన్నారు.


పినపాడు రైల్వేగేటు వద్ద గుంతలు

ఏఎన్‌యు వీసీని కలసిన ఏఐఎస్‌ఎఫ్ ప్రతినిధులు

ప్రజాశక్తి - ఏఎన్‌యు

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ గంగాధర్‌ని ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘం గురువారం కలిసింది. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు పాలం నాసరయ్య మాట్లాడుతూ యూజీసీ నెట్ సహా గ్రూప్-I, II, III, IV, ఎస్‌ఎస్సి, బ్యాంకింగ్, డీఎస్సీ వంటి ప్రభుత్వ ఉద్యోగాలకు విద్యార్థులు ఎక్కువమంది అర్హత సాధించేలా విశ్వవిద్యాలయం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన విసి గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులకే విశ్వవిద్యాలయం ఉంది. ఎవరెవరికి ఏ నైపుణ్య శిక్షణలు అవసరమో, ఎంతమందికి అవసరమో స్పష్టమైన జాబితా ఇస్తే, యూనివర్సిటీ తరఫున ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అఖిల్, ఉపాధ్యక్షులు అర్జున్, వెంకటేశ్వర్లు నాయక్, శ్రీకాంత్, కార్యదర్శి జాన్ సైదా, డేవిడ్, మరియ బాబు తదితరులు పాల్గొన్నారు.


దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

289వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 289వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు, సిపిఎం నాయకులు ఎమ్మెల నరసింహారావు, యూనియన్ కార్యదర్శి కె.స్టీవెన్, కార్మికులు సిహెచ్.పిచ్చయ్య, ఎం.గురవయ్య, ఎం.ఆశీర్వాదం, డి.నాగేశ్వరావు ప్రారంభించారు. దీక్షల్లో షేక్ ఇమాంబి, ఈ. శరమ్మా, వి.రిబ్కా, బి.శివమ్మ, యు.కాసమ్మలు కూర్చున్నారు. కార్యక్రమంలో వై.సాంబశివరావు, ఇస్మాయిల్, బి.అంకయ్య, హగ్గయ్య, శివకుమారి, సువర్ణకుమారి, నాగమల్లీశ్వరి, జి.అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బూరగ వెంకటేశ్వర్లు

సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తాడేపల్లి

విశాఖపట్నంలో డిసెంబరు 31వ తేదీ నుండి జనవరి 4 వరకు విశాఖపట్టణంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని తాడేపల్లి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు బూరగ వెంకటేశ్వర్లు కోరారు. గురువారం స్థానిక నెహ్రూబొమ్మ సెంటర్లోని మున్సిపల్ కార్మికుల మత్సర్ పాయింట్ వద్ద గ్రూపు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మేరీ, నాని, సతీష్, కామాక్షి, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు

జానకమ్మకు టిడిపి నేతల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి

టిటిడి ట్రస్ట్ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో పలువురు దేశం నాయకులు, చేనేత ప్రముఖులు, పద్మశాలియ ప్రముఖులు హాజరై ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. జానకిదేవిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ఛైర్మన్ మన్నెం రమేష్ బాబు, టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు, వాకా మాధవరావు, జన్నాదుల బాలకృష్ణ, మునగాల విఠల్ రావు, ఆకురాతి లక్ష్మణ్, అన్నం నాగబాబు, అనుమోలు శ్రీనివాసరావు, పొట్లబత్తుని నరసింహారావు, కట్టా నాని, ఇంకొల్లు శంకరరావు, గోవాడ రవి పాల్గొన్నారు.

ఎంఎస్‌సి ద్వితీయ సెమిస్టర్ ఫలితాల విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని ఎంఎస్‌సి ద్వితీయ సెమిస్టర్ ఫలితాలను గురువారం విడుదల చేశారు. సందర్భంగా సీఈ ఆలపాటి శివప్రసాద రావు మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులు పున: మూల్యాంకనం కోసం సెప్టెంబర్ 26వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. పరీక్షా ఫలితాలు, పరీక్షల సమగ్ర సమాచారం www.anu.ac.inలో లభ్యమవుతుందని ఎఎన్‌యు పరీక్షల సర్వ నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాదరావు స్పష్టంచేశారు.

జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ తమీమ్ అన్సారియా



ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తిని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం జిల్లా కోర్టులో ప్రధాన న్యాయమూర్తిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

నూతన కలెక్టర్‌కు ఎపిజిఇఎ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా సంఘం జిల్లా నాయకులు గురువారం జిల్లా నూతన కలెక్టర్‌కు తమీమ్ అన్సారియాకు శుభాకాంక్షలు తెలియజేశారు. గత మూడేళ్లుగా గుర్తింపు పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల నాయకులతో జిల్లా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించట్లేదని కలెక్టర్ దృష్టికి వెళ్లగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లాషాఖాద్రి, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోటా సాహెబ్ , జిల్లా కోశాధికారి, పోతురాజు, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత పాల్గొన్నారు.



పూల బొకే అందచేస్తు అసోసియేషన్ నాయకులు



ఆహ్వానపత్రం ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, తదితరులు

బీహార్ ఓటు పరిణామాలపై రేపు సభ

ప్రజాశక్తి-గుంటూరు

భారత రాజ్యాంగం – ఎన్నికల కమిషన్ – బీహార్ ఓటు పరిణామాలు అనే అంశంపై ఈనెల 20వ తేదీన సాయంత్రం 5 గంటలకు బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. గురువారం సభకు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా చంద్రశేఖర్, ఐలు రాష్ట్ర నాయకులు నర్రా శ్రీనివాసరావు, ట్రాన్స్‌కో రిటైర్డ్ డిఇ ఎస్.ప్రకాష్, చార్వాక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియమ్స్ పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు విల్సన్, ఎం.ప్రేమ్‌జ్యోతిబాబు, నల్లపు నీలాంబరం, డాక్టర్ ఎం.సుధ, టి.గోవిందు, శిఖా సురేష్, ఎంఎ చిష్టీ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుంటూరు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్శిటిలో ఈ నెల 17 నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు పలు విభాగాలలో పతకాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వం ౕరావు గురువారం తెలి పారు. అండర్ – 18 బాలికల విభాగంలో ఆవుల భూమిక నీలాంబరి 1000 మీ. పరుగు పందెంలో ప్రథమ, 400 మీ. పరుగు పందెంలో తృతీయ, పసుపులేటి తిరుపతమ్మ షాట్ పుట్ లో ద్వితీయ, 100 మీ. పరుగు పందెంలో తృతీయ, పిన్నెబోయిన స్రవంతి షాట్‌పుట్‌లో తృతీయ స్థానం సాధించారన్నారు. అండర్ – 18 బాలుర విభాగంలో కొప్పుకొండ వెంకట వసంత చరణ్ జావెలిన్ త్రోలో ప్రథమ స్థానం, బూదాల చైతన్య హైజంప్‌లో ద్వితీయ, 110 హర్డీల్స్‌లో తృతీయ స్థానం, గోలసం శ్రీనివాస్ 100మీ, 200మీ పరుగు పందెంలో ద్వితీయ స్థానం, ధన్నవరపు త్రినాధ్ షాట్ పుట్‌లో ద్వితీయ, 110 హర్డీల్స్‌లో తృతీయ, ధర్మవరపు శివాజి 1000 మీ పరుగు పందెంలో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాడెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయా పోటీలలో ప్రతిభ చాటిన తమ విద్యార్థులు ఈ నెల 27, 28, 29 తేదీలలో ఏలూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చాటి పల్నాడు జిల్లాకు కళాశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు గడించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డైరక్టర్‌లు కాట్ల రామకోటేశ్వరరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, పివి.అచ్యుతరావు, ఫిజికల్ డైరక్టర్ రాయల అంజనేయులు విద్యార్థులను అభినందించారు.



సంక్రాంతి నాటికి వెస్ట్ బైపాస్ అందుబాటులోకి : పెమ్మసాని

రూ. 2 కోట్లతో ఫుట్ ఓవర్ బ్రిడ్జికి ప్రణాళికలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

వెస్ట్ బైపాస్ వంతెనను సంక్రాంతి నాటికి అందుబాటులోకి తీసుకురాబోతున్నామని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గత వైసిపి ప్రభుత్వం అవలంబించిన ప్లానింగ్ లేని ప్రణాళికల వల్ల గుంటూరు టు విజయవాడ వెళ్ళే ప్రయాణికులకు కొంత ప్రయాణ దూరం పెరుగుతుందని, స్థానికులకు ఇబ్బంది లేకుండా ఫుట్ ఓవర్ బ్రిడ్జికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. గురువారం గుంటూరు నుంచి గొల్లపూడి మీదుగా హైదరాబాద్, విశాఖపట్నం కనెక్టివిటీకి ఉపయోగపడే వెస్ట్ బైపాస్‌ను పెమ్మసాని ఎన్‌హెచ్‌ఎఐ అధికారులతో కలిసి పరిశీ లించారు. నిర్మాణాలు, పెండింగ్ పనులు, అండర్ పాస్ వర్కులు తదితర అంశాలను అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. గుంటూరు విజయవాడ మీదుగా వెళ్లే ప్రయాణికులకు హాయ్ ల్యాండ్ సమీపంలోని అండర్ పాస్ నుంచి యూ టర్న్ తీసుకుని జాతీయ రహదారి గుండా వెళ్లాల్సి ఉంటుందని, సాధారణంగా 2014 – 19 సమయంలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిర్మాణాన్ని వైసిపి వచ్చాక పూర్తిగా పట్టించుకోలేదన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధమవుతున్న ఔటర్ రింగ్ రోడ్డు ద్వారా ఈ సమస్యకు పరిష్కారం అందించబోతున్నామని తెలిపారు.



మ్యాప్ ను పరిశీలిస్తున్న ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్

అలాగే ఈ అండర్ పాస్ వద్దగల స్థానికులకు ప్రయాణ రాకపోకలకు ఇబ్బంది లేకుండా రూ. 2 కోట్ల నిధులతో ఫుట్ బ్రిడ్జి ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కాగా డిసెంబర్ చివరికి నిర్మాణం పూర్తి చేసి సంక్రాంతి కల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని, ప్రస్తుతం పనులన్నీ సజావుగా సాగుతున్నాయి అని పెమ్మసాని ఈ సందర్భంగా వివరించారు. పర్యటనలో ఎన్ హెచ్ ఎ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ పార్వతీశం ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యార్థులకు బంగారు భవిష్యత్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో 5వ జాతీయ ఫార్మకో విజిలెన్సు వారోత్సవాలు రెండోరోజు కొనసాగాయి. కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు ఫార్మకోవిజిలెన్సు ప్రాముఖ్యతను గురించి వివరించారు. విద్యార్థులు కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన మౌలిక వసతులను వినియోగించుకొని ఉత్తమ ఫార్మాసిస్టులుగాను, ఉత్తమ పౌరులుగా అభివృద్ధి చెందాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిథిని యాజమాన్యం వారు శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఫార్మకాలజీ విభాగం ఈపోస్టర్ ప్రెజంటేషన్ పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు కళాశాల నుంచి ఆలా హాస్పిటల్ వరకు ఫార్మకోవిజిలెన్సు ప్రాముఖ్యతను తెలియచేసే ప్లకార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ఫార్మా.డి.డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఎస్ఎస్‌వి.రమణ

పరుగు పందెంలో టిజెపిఎస్ విద్యార్థికి బహుమతి

ప్రజాశక్తి-గుంటూరు

అథ్లెటిక్స్ అసోసియేషన్ అఫ్ గుంటూరు డిస్ట్రిక్ట్ వారు జిల్లాస్థాయిలో నిన్న ఆచార్య నాగార్జునా యూనివర్సిటీలో నిర్వహించిన పోటీలలో తమ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని షేక్ పర్వీన్ 200 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, వంద మీటర్ల హర్డిల్స్‌లో ద్వితీయ స్థానం సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్ కామేశ్వరశాస్త్రి తెలిపారు. అంతే కాకుండా ఈనెల 27న ఏలూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలియచేశారు. ఒక వైపు చదువు, మరొక వైపు క్రీడలలో రానిస్తున్న క్రీడా కారిణిని కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాం సుందర్, సెక్రెటరీ కరస్పాండంట్ కె.వి.బ్రహ్మం, కళాశాల వ్యాయామ అధ్యాపకులు టి.వాసుదేవరావు అభినందనలు తెలిపారు.



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

మనసు పెడితే ఆవిష్కరణలు సాధ్యమే

పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు మనసు పెట్టి చేస్తే ఏ ఆవిష్కరణలు అయినా సాధ్యమేనని పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ ప్రొమోషన్స్ అండ్ కొలాబరేషన్స్ ఆధ్వర్యంలోని ఈసెల్ ఆధ్వర్యంలో ' ఇట్స్ మై స్టోరీ' అనే ఇతివృత్తంతో గురువారం విద్యార్థులకు సదస్సును నిర్వహించారు. మల్లేశం మాట్లాడుతూ పటాసరాలు తయారు చేసే సమయంలో తన తల్లి గంటల తరబడి కూర్చుని 'అసు' పనిని చేస్తుండేదని, దీని వల్ల ఆమె భుజాలు, చేతులు నొప్పితో బాధపడేదన్నారు. ఒక చీరకు అసు పోయాలంటే దాదాపు 9వేల సార్లు చేతిని అటు ఇటూ తిప్పాల్సి వచ్చేదన్నారు. తన తల్లి కష్టాన్ని తగ్గించడానికి యంత్రాన్ని తయారుచేయాలనే సంకల్పం మొదలైందన్నారు. అసు యంత్రం తయారీ పనిని ముందుగా తాను 5 విభాగాలుగా విభజించుకున్నానని పేర్కొన్నారు. ఒక్కో విభాగం పని పూర్తవ్వడానికి ఒక సంవత్సరం పట్టిందన్నారు. అలా 2 విభాగాలు పూర్తి అయిన తర్వాత యంత్ర నమూనాలు సరిగా పని చేయలేదని, పదే పదే తప్పులు జరిగాయని, అయినా వెనుకడుగు వేయలేదని తెలియజేశారు. యంత్రం తయారీకి అవసరమైన భాగాలు కొనడానికి సరిపడా డబ్బు లేకపోవడం పెద్ద సమస్య అయ్యిందన్నారు. కొన్ని సార్లు అప్పులు చేసి, కొన్ని సార్లు చిన్న చిన్న పనులు చేసి డబ్బు సేకరించానని వెల్లడించారు. చాలామంది తన ఆలోచనను సీరియస్‌గా తీసుకోలేదని, నీకు చదువు కూడా పూర్తిగా లేదు, యంత్రం ఎలా తయారు చేస్తావు? అని అవమానించారని, ఇలా దాదాపు 7 ఏళ్లపాటు నిరంతర ప్రయత్నాల తర్వాత 'అసు యంత్రం' విజయవంతమైందని చెప్పారు. ఈ యంత్రం పటాసరాల నేయడంలో ఉండే గంటల కొద్దీ సమయాన్ని, శ్రమను ఆదా చేయడమే కాకుండా నేసేవారి శారీరక నొప్పులను కూడా తగ్గించిందన్నారు. విద్యార్థులు ఏదైనా ఆవిష్కరణలు చేయాలనుకుంటే వారికి 24 గంటలు అదే ధ్యాస, తపన, పట్టుదల ఉండాలన్నారు. విమర్శకులు ఎప్పుడూ ఏదో ఒకరకంగా మనల్ని వెనక్కి లాగాలని ప్రయత్నిస్తూనే ఉంటారని, వారి మాటలను పట్టించుకోకుండా లక్ష్యం వైపు మాత్రమే అడుగులు వేయాలన్నారు. తాను తయారుచేసిన యంత్రాన్ని ఇప్పటివరకు అవసరాలకు అనుగుణంగా 3 సార్లు మార్చానని, మొదట మెకానికల్‌గా తయారుచేశానని, తర్వాత ఎలక్ట్రానిక్ పరికరాలతో తయారుచేశానని, ప్రస్తుతం మైక్రో ప్రాసెసర్లతో ప్రోగ్రామింగ్ చేసి వివిధ రకాల డిజైన్‌లను అందించే అసు యంత్రాన్ని తీసుకువచ్చానని వెల్లడించారు. ఇప్పటివరకు దాదాపు 2500కు పైగా యంత్రాలను తయారుచేసి చేనేత కార్మికులకు అందించానని, నేడు వస్తున్న ప్రతి పోచంపల్లి చీర కూడా... తాను తయారుచేసిన అసు యంత్రం పైనే తయారు చేసినవేనని మల్లేశం తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు.



మల్లేశంను సత్కరిస్తున్న అధ్యాపకులు